



# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in | సంపుటి:16 | సంచిక :239 | 24 శుక్రవారం, జులై 2026 | పేజీలు : 08 | వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari




## కోచింగ్ సెంటర్లకు దాసోహంగా మారిన నీట్

- వెంటనే రద్దు చేసి, రాష్ట్రాలకే బాధ్యతలు ఇవ్వాలి
- విద్యార్థుల ఆందోళనకు మద్దతు పలికిన మాజీ సిఎం స్టాలిన్

**చెన్నై,జులై 23( ప్రజా వీక్షణం ):**

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన నిరస నలపై తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ స్పంది ంచారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులకు తన పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్టు పెట్టారు. నీట్ పరీక్షను నిలిపివేయడమే విద్యార్థుల సమస్యలకు ఏకైక పరిష్కారమని పేర్కొన్నారు. 'రాష్ట్రాలను నమ్మండి.. నీట్‌ను రద్దు చేయండి' అని డిమాండ్ చేశారు. నీట్ ప్రవేశపెట్టిన మూడు ప్రధాన లక్ష్యాల్లోనూ ఈ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని స్టాలిన్ ఆరోపించారు. విద్యలో సమాన అవ కాశాలు కల్పించడం, పారదర్శకత పెం చడం, నాణ్యమైన విద్యను ప్రోత్సహించడం వంటి లక్ష్యాలు సాధించడంలో నీట్ విఫలమైందని విమర్శించారు.

...మిగతా 2 లో...



## గ్లోబరీనా సంస్థతో నాకు సంబంధం లేదు

- క్షమాపణలు చెప్పకుంటే లీగల్ చర్యలు
- రేవంత్ వ్యాఖ్యలపై కెటిఆర్ హెచ్చరిక

**హైదరాబాద్,జూలై23( ప్రజా వీక్షణం ):**

2019 ఇంటర్ ఫలితాల్లో కేటీఆర్ బినామీ సంస్థ గ్లోబరీనా అవకతవకలకు పాల్పడిందని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ముఖ్యమంత్రి హోదాకు తగిన విధంగా ఒక్కసారైనా వ్యవహరించాలని సూచించారు. పేపర్ లీక్ వంటి అత్యంత దురదృష్టకర ఘటనను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తూ తప్పుడు ప్రచారం చేయడం ముఖ్యమంత్రి పదవికే మచ్చ తెచ్చే చర్య అని ఆయన ఆరోపించారు. గ్లోబరీనా సంస్థతో బీఆర్ఎస్‌కు, తన కుటుంబానికి లేదా తనకు ఎలాంటి సంబంధం లేదని కేటీఆర్ మరోసారి స్పష్టం చేశారు. ఈ విషయంలో చేసిన ఆరోపణలపై క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో న్యాయపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. దీనికి సంబంధించి తమ న్యాయ బృందం త్వరలోనే ముఖ్యమంత్రికి లీగల్ నోటీసు పంపనున్నట్లు వెల్లడించారు. అలాగే, ముఖ్యమంత్రి తరచూ తనపై అసభ్యకరమైన, ఆధారరహిత ఆరోపణలు చేస్తున్నప్పటికీ వాటికి తాను ఎక్కువగా స్పందించలేదని కేటీఆర్ పేర్కొన్నారు. తన మౌనం ఆరోపణలను అంగీకరించినట్లు కాదని, నిరాధార విమర్శల స్థాయికి దిగజారి వాదించడం తనకు ఇష్టం లేదని వ్యాఖ్యానించారు.

# గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది బలి...

- గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ
- పేరు మార్చుకుని పరీక్షల కాంట్రాక్ట్ పొందింది
- గ్లోబరీనా తప్పిదాలకు కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి
- ధర్మేంద్ర రాజీనామాను బిఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయదు
- బిఆర్ఎస్, బిజెపిలు రెండూ ఒక్కటే
- సర్ ప్రక్రియలో ఎస్సీఎస్టీ, ఓట్లు తొలగించే కుట్ర
- అందుకే అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నాం
- ఓటు లేకపోతే పథకాలు పోతాయని హెచ్చరిక
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జులై 23( ప్రజా వీక్షణం ):**

గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామి సంస్థ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు ఆరోపించారు. గురువారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది చనిపోయారని.. ఆ సంస్థ పేరు మార్చుకొని పరీక్షల కాంట్రాక్టు పొందిందని వ్యాఖ్యానించారు. వీటి ఆధారంగానే నీట్ కుంభకోణం జరిగిందన్నారు. గ్లోబరీనా తప్పిదాలపై కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

...మిగతా 2 లో...



## అన్ని క్రెడిట్లు ఖాతాలో వేసుకుంటారు కదా

- విద్యార్థులపై లాఠీఛార్జ్ క్రెడిట్ కూడా మీదేనా
- ప్రధాని మోడీపై ప్రియాంక సెటైర్లు

**న్యూఢిల్లీ,జూలై23( ప్రజా వీక్షణం ):**

నీట్ పేపర్ లీక్, చలో పార్లమెంట్ నేపథ్యంలో విద్యార్థులపై పోలీసుల దాడి ఘటనలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. దేశ యువత ఏ విజ యం సాధించినా తన ఖాతాలో వేసు కునే ప్రధాని.. విద్యార్థులపై దాడులకు కూడా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

...మిగతా 2 లో...



## ఎల్‌నినోతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం

- అధికారులతో మంత్రి పొన్నం సమీక్ష
- కార్యాచరణతో ముందుకు సాగాలని సూచన

**సిద్దిపేట,జూలై23( ప్రజా వీక్షణం ):**

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని తెలం గాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యా నించారు. దీనినుంచి బయటపడేలా కార్యా చరణతో సాగాలని అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఐఓసీ కార్యాల యంలో సిద్దిపేట, కరీంనగర్, హనుమ కొండ జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ఎల్‌నినో ప్రభావంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల అధికారులు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..

...మిగతా 2 లో...

## పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టు...

### - ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జూలై23( ప్రజా వీక్షణం ):**

నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన భారీ నిరసనల నేపథ్యంలో ప్రధాని మోదీ ఎట్టకేలకు స్పందించారు. పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రధాన మంత్రి ఎక్స్ వేదికగా తెలిపారు. పేపర్ లీక్ ఘటనల్లో ప్రమేయం ఉన్నవారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా చూసేందుకు ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఈ విషయంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అలాగే మన యువత భవిష్యత్తుకు హాని కలిగించే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటమే తమ తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు. 'మన యువత సంక్షేమం, వారి భవిష్యత్తు కంటే.. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు మేము తీసుకుంటున్న వరుస చర్యల్లో ఇది భాగం. యువత భవిష్యత్తును దెబ్బతీసేందుకు ప్రయత్నించే వారిని వదిలిపెట్టేది లేదు' అని ప్రధాని చెప్పారు.

## కాంగ్రెస్, కమ్యూనిస్టుల జంతర్ మంతర్ రాజకీయాలు...

- గతంలో లీక్ అయితే కాంగ్రెస్ నేతలు రాజీనామా చేశారా
- టెన్త్ లీకేజీలో రేవంత్ రెడ్డి ఎందుకు రాజీనామా చేయలేదు
- కేంద్రమంత్రి మంత్రి కిషన్ రెడ్డి మండిపాటు



**న్యూఢిల్లీ,జూలై23( ప్రజా వీక్షణం ):**

జంతర్ మంతర్‌లో జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలు పట్టుకుని కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీల నేతలు రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలను కూల్చా లని చూస్తున్నా రంటూ ప్రతిపక్ష పార్టీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పేపర్లు లీక్ అయినప్పుడు కాంగ్రెస్‌లోని నేతలు ఏ రోజైన రాజీనామా చేశారా? అని ఆ పార్టీ నేతలను నిలదీశారు. యూపీఏ హయాంలో ప్రశ్న పత్రాలు లీక్ అయ్యాయనే విషయాన్ని గుర్తు ఉంచుకోవాలని ఆ పార్టీ నేతలకు కేంద్ర మంత్రి ఈ సందర్భంగా సూచించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్‌తోపాటు రాష్ట్రాల్లో జరుగుతున్న సంఘటనలు దురదృష్టకరమని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సంఘటనలు రాజకీయ ప్రేరేపితమైనవని అభివర్ణించారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ..

...మిగతా 2 లో...



## ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి

- లేకుంటే మీరే తొలగి పోవాల్సి వస్తుంది
- ప్రధాని మోడీకి అభిజిత్ దీప్కే హెచ్చరిక

**న్యూఢిల్లీ,జూలై23( ప్రజా వీక్షణం ):**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలని ప్రధాని మోదీని కాక్రోచ్ జనతా పార్టీ ప్రెసి డెంట్ అభిజీత్ దీప్కే గురువారం మరోసారి కోరారు. కేంద్రం స్పంది ంచని పక్షంలో ఈ రాజీనామాల పర్వం ప్రధాని మోదీ వరకూ చేరు తుందని వ్యాఖ్యానించారు. 'మోదీ జీ.. మిమ్మల్ని మరోసారి అభ్యర్థిస్తున్నా.. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ఆమో దించండి. లేకపోతే ఇది ఆయన రాజీ నామాకే పరిమితం కాదు. మీ రాజీ నామా వరకూ వస్తుంది' అని అన్నారు.

...మిగతా 2 లో...

ప్రజావీక్షణం దినపత్రిక

## సంపాదకీయం

# యువత ఆక్రోశానికి.. సమాధానమేదీ?

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. వరుసగా నాలుగోరోజు కూడా ఉభయ సభల్లో గందరగోళం నెలకొంది. సమావేశాలు సజావుగా సాగడం లేదు. నీట్ లీకేజీపై ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో కాక్రోచ్ జనతాపార్టీ ఆందోళనలకు దిగింది. నీట్ లీకేజీకి బాధ్యతగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో సంసద్ చలో ఆందోళనకు పిలుపునిచ్చింది. వారి ఆందోళనలో వందశాతం న్యాయం ఉంది. ఎందుకంటే పరీక్షలను కూడా సక్రమంగా నిర్వహించలేని అసమర్థులు...పాలకులు అయినప్పుడు ప్రజలు స్పందిస్తారు. నిలదీస్తారు. నీట్ పరీక్ష వల్ల జరిగిన గందరోగళం ఎందరినో బలితీసుకుంది. ఎందరో తల్లిదండ్రులు క్షోభకు గురయ్యారు. దీనిని ఓ చిన్న సమస్యగా ప్రభుత్వం భావించి ఉండవచ్చు. కానీ విద్యార్థులకు మాత్రం ఇది జీవన్మరణ సమస్య. ఇకపోతే నాలుగు రోజులుగా గందరగోళం జరుగుతున్నా ప్రధాని మోడీ మౌనం వీడడం లేదు. కేవలం ఎక్స్ వేదికగా కఠినంగా వ్యవహరిస్తామని, నీట్ దోషుల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రకటించి చేతులు దులుపుకున్నారు. దేశంలో ఓ పెద్ద ఆందోళన జరుగుతంటే ఇదేనా ప్రధానిగా ఉన్న వ్యక్తి చేయాల్సిన పని. మణిపూర్ అల్లర్లు, ఢిల్లీలో రైతుల ఆందోళన, నీట్ పరీక్షా పేపర్ లీకేజీ, అయోధ్య విరాళాల చోరీ..ఇటీవల వరుసగా జరిగిన సంఘటనలు దేశాన్ని కుదిపేస్తున్నాయి. వీటిపై పార్లమెంటులో చర్చించడం జరగాలి. ప్రధాని మోడీ మౌనం వీడి పార్లమెంట్‌కు వచ్చి, నేరుగా సమాధానం చెప్పాల్సిన ముఖ్యమైన అంశాలు. దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్‌ను మౌనమునిగా విమర్శించిన మోడీ ఇప్పుడు అంతకు మించి మౌనంగా మారారు. పార్లమెంట్ జరుగుతన్నా రాకుండా చోద్యం చూస్తూ ఎక్స్‌లో పోస్టులు పెట్టడం సరికాదు. ఇక్కడ సమాధానం చెప్పడం అంటే దేశప్రజలకు సమాధానం చేరవేయడంగా గుర్తించాలి. బాధ్యతగల ప్రధానిగా మోడీ పార్లమెంట్‌కు వచ్చి సమాధానం ఇవ్వాలి. కానీ అలా జరగడం లేదు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదు. ఆయన వందిమాగధులు ఇదంతా విపక్షాలతో తమకున్న పంచాయితీలాగా సవాళ్లు విసరుతున్నారు. దేశం తీవ్ర ఆందోళనలో ఉంటే ఇదేనా పాలక పార్టీ వ్యవహరించే తీరు. ఇకపోతే దేశంలోని వ్యవస్థల్లో అవినీతి పాతుకుపోయిందనడానికి నీట్ పేపర్ లీకేజీ వంటివి పరాకాష్టగా చూడాలి. అవినీతి అన్నది రాజకీయ నాయకుల హక్కుగా మారింది. ప్రజలను ఏమార్చి, అధికారం చేపట్టగానే, ఓటు బ్యాంకు రాజకీయాలు తప్ప దేశహితం, దేశాన్ని ముందుకు తీసుకుని వెళ్లేందుకు అసవరమైన నిర్ణయాలు తక్కువే జరుగుతున్నాయి. ఇటీవల రామమందిరంలో విరాళాల చోరీ ఘటన తెలిసిందే. అవినీతి కేసుల్లో దోషులకు మరణశిక్ష విధించాలి. అవినీతి సాధారణమేనని సగటు భారత పౌరులు ఆలోచించే పరిస్థితి నెలకొన్నది. దొరికే వరకు కూడా ఇది తప్పు అని కూడా భావించడంలేదు. వ్యవస్థలో అవినీతిని రూపుమాపాలని ప్రభుత్వం నిజంగా భావిస్తే, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. చట్టాన్ని సవరించాలి. దోషులకు మరణ శిక్ష విధించేలా మార్పులు చేయాలి. ఉన్న చట్టాలతోనే కఠిన శిక్షలు విధించాలి. ఇకపోతే దేశంలో విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. గత పదేళ్లలో ఏకంగా 152 పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. సగటున నెలకు ఒక పేపర్ లీక్ అవుతున్నా బాధ్యులైన వారికి పడిన శిక్షలు మాత్రం సున్నా అని ధ్వజమెత్తారు. నిజంగానే ఇది ముమ్మాటికీ నిజం. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి నిరసనగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడానికి ముందే ప్రధాని మోడీ పార్లమెంటులో స్పందించి ఉంటే ఈ గందరగోళం చెలరేగేది కాదు. ప్రతి ఆందోళనను రాజకీయ కోణంలో చూడడం, విపక్షాలను తిట్టిపోయడం వల్ల సమస్యలను పాలకులు గుర్తించడం లేదు. ఒకప్పుడు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన భారత విద్యా వ్యవస్థ.. అక్రమాలు, లీకేజీలకు నిలయంగా మారింది. దేశంలో పేపర్ లీకేజీలు ఒక పెద్ద మాఫియాగా మారాయి. దీని వెనుక ఉన్న బడాబాబులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతూ వస్తోంది. జంతర్ మంతర్ వద్ద భారతీయ యువత నిరసనలను సీరియస్‌గా తీసుకోవాల్సి ఉండగా, దానిని అణచివేయడం ఎలా అన్న ఆలోచననే అధికారపక్షం ఆలోచన చేయడం సరికాదు. నిరసనల్లో లక్ష మందికి పైగా యువకులు, విద్యార్థులు పాల్గొని ఉంటారని ఫోటోలు స్పష్టంగా సూచిస్తున్నాయి. తొలుత ఒక మార్చ్‌గా అనుకున్నది తరువాత నిరసన ప్రదర్శనగా పరిణమించింది. ఎంతోకాలంగా ఆగ్రహంతో ఉన్న యువత ఈ అవకాశాన్ని అనుకూలంగా తీసుకుని, వెల్లువెత్తి జనసంద్రంగా మారినట్లు మనకు కనిపిస్తోంది. మన దేశంలో రాజకీయ పార్టీల ర్యాలీలకు డబ్బులు, ఇతర ప్రలోభాలతో జనాన్ని సమీకరించడం పరిపాటి. అయితే ఈ నిరసన ప్రదర్శన అలా జరగలేదు. జంతర్ మంతర్‌కు చేరిన వారందరూ తమకు తాముగా స్వచ్ఛందంగా వచ్చినవారే. ప్రతి ఒక్కరూ సామాజిక మాధ్యమాలలో విజ్ఞప్తులకు ప్రతిస్పందించి స్వచ్ఛందంగా వచ్చినవారే. ఎవరి ప్రయాణ ఏర్పాట్లు వారే చేసుకుని, సుదూర ప్రాంతాల నుంచి నడిచి వచ్చినవారు చాలామంది ఉన్నారు. ఇంకో ముఖ్య విషయమేమంటే వచ్చిన వారిలో యువ మహిళల శాతం అత్యధికంగా ఉండడం. ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నవారిలో అత్యధికులు ఇటువంటి నిరసనలలో తొలిసారి పాల్గొన్నవారే కావడం మరో వాస్తవం. కేవలం నీట్ తదితర ప్రశ్నపత్రాల లీక్‌కు రగిలిపోయి మాత్రమే యువత జంతర్ మంతర్ వద్ద ధర్నాకు రాలేదని ఖచ్చితంగా చెప్పవచ్చు. దేశంలో పెచ్చరిల్లు తోన్న నిరుద్యోగం, అవినీతిమయమైన అధికార వ్యవస్థలు, రాజకీయ పార్టీల కపటాలు అన్నీ కలగలిపి వారిని ఈ నిరసనలో పాల్గొనేలా ప్రోత్సహించాయనే చెప్పాలి. విద్యాభ్యాసాన్ని పూర్తిచేసుకుని ఉద్యోగాలను వెతుక్కుంటున్న వారు, నియామకాలలో అవకతవకలకు బాధితులైనవారు ఎందరో ఆ నిరసనకారుల్లో ఉన్నారని చెప్పక తప్పదు. దేశ పాలనావ్యవస్థల్లో అవినీతి మితిమీరి, రాజకీయ అవినీతి పెరిగి పోవడం, పాలకుల విలాసాలు, ప్రజలేమో అవస్థల పాలవుతున్న తీరు కారణంగా యువత నిరసనలకు ఉద్యమించిందని చెప్పక తప్పదు. దీనికి విదేశీ హస్తం ఉందనో లేదా మరే ఇతర కారణాలనో చూపి మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు కూడా మంచిది కాదు. సమస్యలను గుర్తించి పాలకులు తమ తీరును మార్చుకోవాలి. ఇది కేంద్ర రాష్ట్రాల పాలకులుకు ఓ హెచ్చరిక కావాలి. అలాగే ఈ యువ నిరసన ఒక ఆరంభం మాత్రమే. ఇది దావానలంలా విస్తరించినా ఆశ్చర్య పోనవసరం లేదు. పాలకులు బుద్ధి తెచ్చుకుని మారకపోతే యువత చరిత్ర సృష్టిస్తుందని చెప్పక తప్పదు.

# గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది బలి...

మొదటిపేజీ తరువాయి

గురువారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది చనిపోయారని.. ఆ సంస్థ పేరు మార్చుకొని పరీక్షల కాంట్రాక్టు పొందిందని వ్యాఖ్యానించారు. వీటి ఆధారంగానే నీట్ కుంభకోణం జరిగిందన్నారు. గ్లోబరీనా తప్పిదాలపై కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ ముక్కు నేలకు రాయాలన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో బీఆర్ఎస్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత కేటీఆర్, బీజేపీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కేటీఆర్ బర్త్ డే పై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'కేటీఆర్ పుట్టిన రోజు దావత్ ఇస్తాడో అడగాలి. కేటీఆర్ ఇచ్చే దావత్ నేను తీసుకోలేనేమో. ఆయనవి అన్నీ వేరే పార్టీలు' అంటూ సెటైర్ విసిరారు. హరీశ్ గొప్పవాడైతే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. అతి తెలివి తేటలతో ఏదిపడితే అది మాట్లాడతానంటే నడవదని హరీశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు కన్నెపెల్లి పంపు హౌజ్ గురించి మాట్లాడుతున్నారని... మేడిగడ్డ గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. మేడిగడ్డ గురించి మాట్లాడితే ప్రజలు చెప్పుతో కొడతారని మండిపడ్డారు. మేడిగడ్డ కట్టింది, కూల్చింది బీఆర్ఎస్ వాళ్లే అని వ్యాఖ్యానించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ అయిపోయే వరకూ ఎమ్మెల్యేలను గ్రామాల్లోనే ఉండమని చెప్పానని ముఖ్యమంత్రి అన్నారు. సర్ నాయకులకు సంబంధించింది కాదని, ప్రజలకు సంబంధించిందని స్పష్టం చేశారు. 'తెలిసీ తెలియక నాకు రెండు ఓట్లు ఉన్నాయని అంటున్నారు. కలెక్టర్ అనుమతి తీసుకొని నా గ్రామంలో ఉన్న ఓటును కొడంగల్‌కు మార్చుకున్నాను. గతంలో కొడంగల్ ప్రాంతం కర్ణాటకలోని జిల్లాలో ఉండేది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు చేసినప్పుడు కొడంగల్ పాలమూరులోకి వచ్చిందని చెప్పారు. బీజేపీ కుట్రపూరితంగా ఓట్లను తొలగించే అవకాశముందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతంలో అమాయకుల ఓట్లు పోయే అవకాశముందన్నారు. సర్ ఉద్దేశం ప్రక్షాళన అని.. కుట్ర పూరితంగా సర్‌ను వాడుతున్నారని ఆరోపించారు. సర్ పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే అని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు పోతే.. కాంగ్రెస్ ఓట్లు పోయినట్టే అని అన్నారు. అవగాహన లేకపోవడం, సరైన సమయంలో స్పందించకపోవడం వల్ల ఓట్లు పోయే అవకాశముందన్నారు. 'ఓటుహక్కు లేకపోతే పథకాలు పోతాయి.. ఓటుహక్కు లేకపోతే ఆధార్ పోతుంది. ఓటుహక్కు లేకపోతే గుర్తింపే ఉండదు... ఓటుహక్కు లేకపోతే సంక్షేమం రాదు' అని అన్నారు.బీజేపీలో అంతర్గత కలహాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ నాయకులకు ఒకరంటే ఒకరికి పడదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు ఎక్కడుంటాయో బీజేపీకి తెలుసని వెల్లడించారు. చిన్నచిన్న కారణాలతో ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షలు ఇవ్వాలని డిసైడ్ అయిందని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు.. బ్రోకర్లకు అమ్ముకొని దళారీ వ్యవస్థ తెచ్చారని మండిపడ్డారు. 'మేం ఏం చేస్తున్నామో అదే చెప్తున్నాం' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 శాతం ఎస్ఐఆర్ పూర్తయిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రక్షాళన పేరుతో ఓట్లు తొలగించే అవకాశం ఉందని.. అలా జరగకుండా ఉండేందుకు బీఎల్‌వోలను పెట్టామన్నారు. ఓట్లు లేకుంటే ప్రభుత్వ పథకాలు ఎలా వస్తాయని సీఎం ప్రశ్నించారు. గతంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ఆంధ్ర ఓట్లన్నీ తొలగించారు. కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళితే.. జీహెచ్ఎంసీ కమిషనర్‌పై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా బాగా పనిచేస్తోంది.. చాలా ఆస్తులు స్వాధీనం చేసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. ఆ ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతికి పాల్పడినందుకే హరీశ్‌రావుకు కొన్నాళ్లు మంత్రి పదవి ఇవ్వకుండా కేసీఆర్ పక్కన పెట్టారు. గత ప్రభుత్వంలో ఇంటర్ పేపర్ల మూల్యాంకనంలో జరిగిన తప్పిదాలతో 27 మంది విద్యార్థులు బలయ్యారు. గ్లోబరీనా సంస్థ విషయంలో కేటీఆర్ నిజాయతీ నిరూపించుకోవాలన్నారు. విద్యార్థుల మృతికి కారణమైన ఆయన క్షమాపణ చెప్పాలి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు బీఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయలేదని అన్నారు. పేదలకు ఇచ్చే ఇళ్లను బీఆర్ఎస్ నేతలు దళారులకు అమ్ముకున్నారు. జన్వాడ ఫాంహౌస్ భూములపై కేటీఆర్ విచారణ కోరాలి. మేం అధికారంలోకి వచ్చాకే ఇందిరాపార్కు వద్ద ధర్నా చౌక్‌ను తిరిగి ఓపెన్ చేశాం. నాడు వాళ్లు మూసిన ధర్నా చౌక్‌లోనే కేటీఆర్ ధర్నా చేస్తామంటున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్, కమ్యూనిస్టుల జంతర్ మంతర్ రాజకీయాలు...

మొదటిపేజీ తరువాయి

గతంలో షాహీన్‌బాగ్‌లో ఆందోళనలు చేసిన నిరసనకారులు దీని వెనుక ఉన్నట్లు అనిపిస్తుందని అన్నారు. నీట్ పేపర్ లీక్ చేసిన వారిని అరెస్ట్ చేసి కేంద్ర ప్రభుత్వం జైలులో పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు నష్టం జరగ వద్దని మరోసారి నీట్ పరీక్షను నిర్వహించామని వివరించారు. పేపర్ లీక్‌పై 2024 చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్రాన్ని ప్రశ్నించే హక్కు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఉందా? అని బల్లగుద్దీ ప్రశ్నించారు. ఏ ముఖం పెట్టుకొని ప్రధాని ఇంటి ముందు ధర్నా చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఫాస్ట్ ట్రాక్ ద్వారా చట్టాన్ని మరింత కఠినం చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పదో తరగతి పేపర్ లీక్ అయిందని అన్నారు. మరి ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా ఎందుకు చేయలేదని ఆ పార్టీ నేతలను ఆయన నిలదీశారు. చలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహించే సత్తా మీకు ఎక్కడిదంటూ తెలంగాణలోని అధికార పార్టీ నేతల తీరును ఆయన ఎండగట్టారు. విద్యార్థులపై ప్రేమ లేదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిప్పులు చెరిగారు.

## ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి

మొదటిపేజీ తరువాయి



ధర్మేంద్ర ప్రధాన్‌కు కేంద్రం ఇంకా ఎందుకు అండగా ఉంటోందని అభిజీత్ దీప్కే ప్రశ్నించారు. 'దేశంలోని కోట్ల మంది విద్యార్థుల కంటే ఒక విఫల, అసమర్థ మంత్రి ఎక్కువ కాదు కదా? ఒక వేళ మంత్రే ముఖ్యమని భావిస్తే దేశంలో మీకెవరూ ఓటు వేయబోరన్న విషయాన్ని మర్చిపోవద్దు' అని అన్నారు. నీట్ పేపర్ లీక్‌పై చర్చకు కేంద్రం మరోసారి ఆహ్వానించగా సీజేపీ తిరస్కరించిన విషయం తెలిసిందే. ఎలాంటి చర్చైనా జంతర్‌మంతర్ వద్ద లేదా మరో తటస్థ వేదికపై జరగాలని సీజేపీ స్పష్టం చేసింది. ఇక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామన్న ప్రధాని ప్రకటనపై కూడా సీజేపీ ప్రతినిధి స్పందించారు. ఇలాంటి ప్రకటనలతో ఏ ప్రయోజనం ఉండదని అన్నారు. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా మినహా తాము మరొకటి ఆశించట్లేదని స్పష్టం చేశారు.

## ఎల్‌నినోతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం

మొదటిపేజీ తరువాయి

గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. స్వేచ్ఛగా ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. భవిష్యత్తులో తాగునీటికి సంబంధించి ప్రధాన సమస్య వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వచ్చే జూన్ వరకు వర్షాలు లేవని శాస్త్రవేత్తలు చెబుతున్నారన్నారు. పశువులకు పశుగ్రాసం ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయానికి సంబంధించి కరవు పరిస్థితిలో ఆరుతడి పంటలు వేయాలని అన్నదాతలకు సూచిస్తున్నామని అన్నారు. గ్రౌండ్ వాటర్ రోజురోజుకూ పడిపోతోందని.. దీనిని పెంచేందుకు ప్రత్యేక యాక్షన్ ఎ÷−లాన్ ద్వారా ముందుకెళ్లాలని దిశానిర్దేశర చేశారు. వీబీజీ రాంజీ ఉపాధి హామీ పథకం కింద ఇంకుడు గుంతలు తవ్వే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రతి వర్షం చుక్కను కాపాడుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఈ సమావేశంలో సిద్ధిపేట జిల్లా కలెక్టర్ హైమవతి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పేయి, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తాగునీటి సరఫరా, సాగునీటి నిర్వహణ, పశుగ్రాసం, చెరువుల్లో నీటి నిల్వలు, ఇతర అత్యవసర చర్యలపై సమీక్ష నిర్వహించారు. తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రౌండ్ వాటర్ పెంపునకు ఇంకుడు గుంతల తవ్వకం, రైతులు ఆరుతడి పంటలు, ఆయిల్ ఫామ్ సాగు చేపట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని, అవసరమైన వనరులను సిద్ధంగా ఉంచాలని సమావేశంలో నిర్ణయించారు.

## అన్ని క్రెడిట్లు ఖాతాలో వేసుకుంటారు కదా

మొదటిపేజీ తరువాయి

గురువారం పార్లమెంట్ ఆవరణలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. విద్యార్థులను తాను ఎంతో ప్రేమగా చూసుకుంటానని సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టే ప్రధాని మోదీ.. వారిపై బాష్పవాయువు ప్రయోగించి, లాఠీఛార్జ్ చేయించారని విమర్శించారు. అధికార పక్షానికి చెందిన ఎంపీలు పార్లమెంట్ బయట నిల్చొని ఆందోళన చేయడం ఎప్పుడైనా చూశామా? పార్లమెంట్ సమయాన్ని వృథా చేస్తున్నారు. మనం అసలు ప్రజాస్వామ్యంలోనే జీవిస్తున్నామా? పిల్లలు ఆందోళన చేస్తుంటే ఇంటర్నెట్ కట్ చేస్తున్నారు. వాళ్లు ఉగ్రవాదులు కాదు. ఆందోళన చేస్తున్న వారిపై బాష్పవాయువు ప్రయోగించారు. ఇష్టమొచ్చినట్లుగా లాఠీలతో కొట్టారు. ఇదేం ప్రజాస్వామ్యం? క్రీడల్లో పతకాలు సాధిస్తే.. తన వల్లే వచ్చిందని.. మోదీ ఆ క్రెడిట్‌ను తన ఖాతాలో వేసుకుంటారు. అంగారకుడిపైకి వెళ్లినా, రాకెట్లు ప్రయోగించినా వాటినీ తన ఖాతాలోనే వేసుకుంటారు. ఆయన అధికారంలో ఉన్నప్పుడు దాదాపు 152 పేపర్ లీకేజీలు జరిగాయి. వాటికి బాధ్యులెవరు? ప్రస్తుతం విద్యార్థులపై జరుగుతున్న దాడులకు బాధ్యులెవరు? విజయాలను తన ఖాతాలో వేసుకుంటున్న మోదీ.. వీటికి కూడా బాధ్యత వహించాలని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు.

## కోచింగ్ సెంటర్లకు దాసోహంగా మారిన నీట్

మొదటిపేజీ తరువాయి

పాఠశాల విద్యా వ్యవస్థను బలహీనపరిచి, కోచింగ్ సెంటర్ల ఆధిపత్యాన్ని పెంచే పరిస్థితిని నీట్ తీసుకువచ్చిందని పేర్కొన్నారు. విద్యార్థుల ఆవేదన, ఆందోళనలు కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని స్టాలిన్ వ్యాఖ్యానించారు. విద్యార్థుల భవిష్యత్తు, సామాజిక న్యాయం, రాష్ట్రాల హక్కులను దృష్టిలో ఉంచుకుని కేంద్రం తన వైఖరిని పున:సమీక్షించాల్సిన అవసరం ఉందని సూచించారు. సామాజిక న్యాయాన్ని పరిరక్షించాలంటే నీట్ రద్దు అత్యవసరమని స్పష్టం చేశారు. గ్రామీణ, పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నీట్ అన్యాయం చేస్తోందని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని స్టాలిన్ స్పష్టం చేశారు.

# ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు తప్పని సరిగా పాటించాలి డీఎంహెచ్‌వో డా. అప్పయ్య





**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 23 (ప్రజా వీక్షణం న్యూస్)**



జిల్లాలోని ప్రైవేట్ క్లినిక్లు, ఆస్పత్రులు, డయాగ్నొస్టిక్ సెంటర్లు క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం నిబంధనలకు అనుగుణంగా పనిచేయాల ని డీఎంహెచ్‌వో డా. ఏ. అప్పయ్య ఆదేశించారు. ఫిర్యాదులు, పత్రికా కథ నాల నేపథ్యంలో గురువా రం పలు ప్రైవేట్ ఆస్పత్రు ల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వ హించారు. ఈ సందర్భంగా అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న లేదా నిబం ధనలు ఉల్లంఘిస్తున్న సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. చికిత్స ఫీజుల వివరాలు, కన్సల్టెంట్ వైద్యుల సమాచారం ప్రజలకు కనిపించేలా ప్రదర్శించాలని, అవసరం లేని పరీక్షలతో రోగులను ఇబ్బం దులకు గురిచేయ వద్దని సూచించారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అనుమతిలో పేర్కొన్న వైద్యులు, సిబ్బందితోనే సేవలు అందించాలని స్పష్టం చేశారు. ఊరుగొండలోని గాయత్రీ క్లినిక్, ప్రాణ హాస్పిటల్, హను మకొండలోని అపర్ణ నర్సింగ్ హోమ్, లాస్య హాస్పిటల్‌లను తనిఖీ చేసిన ఆయన, నిబంధన లు ఉల్లంఘించిన వారికి నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. డెంగ్యూ నిర్ధారణకు ర్యాపిడ్ టెస్టులపై ఆధారపడకుండా ఎలిసా పరీక్ష ద్వారా నిర్ధారణ చేయాలని, ప్లేట్‌లెట్లు తగ్గిన ప్రతి కేసును డెంగ్యూగా భావించి రోగులను ఆందోళనకు గురి చేయవద్దని వైద్యులకు సూచించారు. అలాగే లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో దామెర వైద్యాధికారి డా. మహేందర్, మురళీ మనోహర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల బ్లాక్ స్పాట్లపై సీపీ ఎన్. శ్వేత ప్రత్యేక పరిశీలన

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపీఎస్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 23 (ప్రజా వీక్షణం న్యూస్)**

జాతీయ రహదారి--163పై కరుణాపురం--పెంబర్తి మధ్య ప్రమాదాలు అధికం గా జరుగుతున్న 10కిపైగా బ్లాక్ స్పాట్లను అధికారుల తో కలిసి పరిశీలించారు. ప్రమాదాల నివారణకు లైటింగ్, హెచ్చరిక బోర్డు లు, రిఫ్లెక్టివ్ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. మద్యం దుకాణాల వద్ద పార్కింగ్ ను క్రమబద్ధీకరించాలని, అవసరమైన చోట్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాద బాధితుల కోసం ఏర్పాటు చేసిన అంబులెన్స్ సేవల ను కూడా పరిశీలించి, అత్యవసర సేవలు మరిం త సమర్థంగా అందించాల ని సూచించారు





# గండిగూడెం పాఠశాలలో 30 మంది విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ

## స్వచ్ఛంద సేవా బృందాన్ని, దాతలను కొనియాడిన ఎంఈవో రామ్మూర్తి

**టి.నర్సాపురం, జూలై 23:(ప్రజా వీక్షణం)**

సమాజ శ్రేయస్సు కోరి ముందుకు వచ్చే సామాజిక సేవా కార్యకర్తల సేవలు ఎంతో ప్రశంసనీయమని ఏలూరు జిల్లా టి.నర్సాపురం మండల విద్యాశాఖ అధికారి టి.రామ్మూర్తి కొనియాడారు. టి.నర్సాపురం గ్రామానికి చెందిన దాతలు సందేపూడి పినాకపాణి, మండం ఆదిత్యల ఆర్థిక సౌజన్యంతో, "మేము సైతం" మిత్ర బృందం ఆధ్వర్యంలో గండిగూడెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలోని 30 మంది విద్యార్థినీ విద్యార్థులకు గురువారం ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో రామ్మూర్తి మాట్లాడుతూ... చదువుకు సంబంధించి ప్రతి అంశాన్ని ప్రభుత్వాలే చూసుకుంటాయని బాధ్యత నుంచి తప్పుకోకుండా, స్వచ్ఛంద సంస్థలు, దాతలు విద్యార్థుల భవిష్యత్తు కోసం భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. "మేము సైతం" మిత్ర బృందం మండలంలో అందిస్తున్న సేవలను ప్రత్యేకంగా అభినందిస్తూ, రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దాతలు అందిస్తున్న ఈ ప్రోత్సాహాన్ని విద్యార్థులు సరిగ్గా ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు ఎస్డీ నాసర్ పాషా, కొరివి శేషారావు, పింగుల మధు, ప్రగడ భద్రయ్య నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, కుమారి, వెంకటేశ్వరావు, రామకృష్ణ, టంగుటూరి రామాంజిబాబు, నాగలక్ష్మి, రంగమ్మ, గణేష్, చంద్రావతి, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.



# నాలుగో రోజుకు చేరిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఆందోళన

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

**తాడేపల్లిగూడెం ప్రతినిధి జులై 22 (ప్రజా వీక్షణం)**

రాష్ట్ర ప్రభుత్వ విశ్వ విద్యాలయాల్లో ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను తక్షణమే క్రమబద్ధీకరించాలని కోరుతూ స్థానిక ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్లో నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఆందోళన గురువారం నాలుగో రోజుకు చేరుకుంది. ఆందోళనలో భాగంగా కాంట్రాక్ట్ అధ్యాపకులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించి నివాళులర్పించారు. సామాజిక న్యాయం, సమానత్వం, సమాన అవకాశాల కోసం డాక్టర్ అంబేద్కర్ చేసిన కృషిని స్మరించుకుంటూ, రాజ్యాంగం కల్పించిన న్యాయస్ఫూర్తికి అనుగుణంగా తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం రాబోయే అధ్యాపకుల నియామకాలకు ముందు అనేక సంవత్సరాలుగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించాలని, వారి సేవా కాలాన్ని గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమాన పనికి సమాన వేతనం సూత్రాన్ని అమలు చేసి, కాంట్రాక్ట్ అధ్యాపకులకు కూడా యూజీసీ వేతన స్కేల్కు అనుగుణమైన వేతనాలు అందించాలని కోరారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కలలుగన్న సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ స్ఫూర్తిని ప్రభుత్వం ఆచరణలో చూపించాలని, విశ్వ విద్యాలయాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల పట్ల న్యాయంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ హీరా బట్టు నాయకత్వం వహించగా, సంయుక్త కార్యదర్శి డాక్టర్ పి.ప్రశాంతి, సభ్యులు లిఖిత, శ్రీరాముడు, బాబులు, డాక్టర్ ఎఫ్రైమ్ బాబు, డాక్టర్ పుత్రయ్య, డాక్టర్ రమణ, డాక్టర్ సురేష్, డాక్టర్. ప్రదీప్, డాక్టర్ సత్యనారాయణతో పాటు క్యాంపస్కు చెందిన పలువురి కాంట్రాక్ట్ అధ్యాపకులు పాల్గొన్నారు.




# రెవెన్యూ మంత్రి అనగానితో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ భేటీ

## బాపట్ల నియోజకవర్గ సమస్యలపై వినతి

## స్పందించిన రెవెన్యూ మంత్రి

**బాపట్ల : జూలై 23 ( ప్రజా వీక్షణం )**

బాపట్ల నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలు తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ భరోసా ఇచ్చారు. బాపట్ల నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలపై ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చేసిన అభ్యర్థనపై మంత్రి స్పందించారు. ఆయా సమస్యలను మంత్రితో ఎమ్మెల్యే చర్చించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి తక్షణం వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మంత్రి అనగాని సానుకూల స్పందన పై ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అమరావతిలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే,నియోజకవర్గ పరిధిలోని పలు కీలక భూ సమస్యలు,అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ భవనాల నిర్మాణాలపై సమగ్రమైన వినతిపత్రాన్ని సమర్పించారు.బాపట్ల నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న భూ వివాదాలు, రెవెన్యూ ఇబ్బందులను శాసనసభ్యులు నరేంద్ర వర్మ మంత్రి దృష్టికి తెచ్చారు .పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెంలో తదితర గ్రామాల్లో ఇనాం భూముల వ్యవహారాన్ని పరిష్కరించాలని కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో నిషేధిత భూముల జాబితా సాంకేతిక కారణాల వల్ల ఇనాం భూములు,వాన్ పిక్ భూముల యాజమాన్య హక్కులపై రైతులు, సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే వివరించారు. లబ్ధిదారులకు పూర్తి హక్కులు కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పిట్టలవానిపాలెం మండలంలో అసంపూర్తిగా నిలిచిపోయిన తహశీల్దార్ కార్యాలయ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.కార్యాలయం అందుబాటులో లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వ భవన నిర్మాణాన్ని పూర్తి చేయడానికి అవసరమైన ప్రత్యేక బడ్జెట్ మరియు అదనపు నిధులను తక్షణమే మంజూరు చేయాలని మంత్రిని అభ్యర్థించారు.ఎమ్మెల్యే నరేంద్ర వర్మ వినతులపై రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సానుకూలంగా స్పందించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్వీసు ఇనాం భూములను 22ఏ నిషేధిత జాబితా నుండి తొలగించి రైతులకు ఊరట కలిగిస్తోందని గుర్తుచేశారు. బాపట్ల నియోజకవర్గంలోని ఇనాం,వాన్ పిక్ భూముల సమస్యలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అలాగే పిట్టలవానిపాలెం తహశీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ నిధుల విడుదలకు సంబంధించిన అంశంపై తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశిస్తామని మంత్రి స్పష్టం చేశారు.మంత్రి స్పందన పై ఎమ్మెల్యే నరేంద్ర వర్మ హర్షం వ్యక్తం చేశారు.బాపట్ల నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి త్వరలోనే పూర్తిస్థాయి పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి
## మంత్రి కొండా సురేఖ

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 23 (ప్రజా వీక్షణం న్యూస్)

హనుమకొండలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం "సే నో టు డ్రగ్స్" నినాదంతో కలెక్టరేట్ నుంచి కాళోజీ జంక్షన్ వరకు 2కే రన్ నిర్వహించారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలి ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అనంత రం అధికారులు, విద్యార్థు లు, జర్నలిస్టులు, ప్రజలతో కలిసి డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎన్ పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న, అదనపు కలెక్టర్ రవి, డీసీ పీ ధారా కవిత తదితరులు పాల్గొన్నారు.






# జూలై 25న కిట్స్ వరంగల్‌లో అలమ్నై మీట్

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 23 (ప్రజా వీక్షణం న్యూస్)

కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) వరంగల్‌లో జూలై 25న "అలమ్నై మీట్ అండ్ సిల్వర్ జూబ్లీ బ్యాచ్ రీయూనియన్ -- క్లాస్ ఆఫ్ 2001" కార్యక్రమం నిర్వ హించనున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాని కి కిట్స్‌వా జాతీయ కార్య వర్గ అధ్యక్షుడు సి. శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా, కిట్స్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మి కాంతరావు అధ్యక్షతన హాజరవుతారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కిట్స్ పూర్వ విద్యార్థులు, జాతీ య కార్యవర్గ సభ్యులు, యాజమాన్యం, అధ్యాపకు లు, సిబ్బంది పాల్గొనను న్నారు.

# ధన్యజీవి నాయుడు నాంచారమ్మ సేవలు చిరస్మరణీయం

## చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జనసేన నాయకుడు జట్ల సత్యనారాయణ

టి.నర్సాపురం:జులై 23(ప్రజా వీక్షణం)

నాయుడు పుల్లయ్య జీవిత భాగస్వామిగానే కాకుండా నలుగురి చేత "మంచి మనిషి" అని అనిపించుకుని, మంచితనాన్ని మూటగట్టుకుని దివికేగిన నాయుడు నాంచారమ్మ (80) సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని టి.నర్సాపురం మండల జనసేన సీనియర్ నాయకులు, పోలవరం ఏ ఎంసీ డైరెక్టర్ జట్లా సత్యనారాయణ అన్నారు.గురువారం బంధంచర్లలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన నాంచారమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి ఆయన జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నాంచారమ్మ కుమారుడు, టి.నర్సాపురం టీడీపీ మండల అధ్యక్షుడు నాయుడు రామకృష్ణ గౌడ్ తో పాటు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సిహెచ్. నవీన్, తోట సత్యనారాయణ, తోట రామకృష్ణ, పింగుల మధు, తాటి రాము, సవరం ఇస్సాక్, శివ, సామాజిక కార్యకర్త ఎస్.డి. నాసర్ పాషా, పలువురు నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# పొగాకు రైతు కుటుంబాన్ని పరామర్శించిన పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

బుట్టాయిగూడెం జులై 23(ప్రజా వీక్షణం)

పొగాకు పంటకు గిట్టుబాటు ధర దక్కక ఆందోళనతో మృతి చెందిన రైతు కుటుంబానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం ముప్పినవారిగూడెం గ్రామానికి చెందిన పొగాకు రైతు పాల వెంకటేష్ మంగళవారం గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పొగాకు పంటకు సరైన గిట్టుబాటు ధర లేకపోవడంతో తీవ్ర మానసిక ఆందోళనకు గురై రైతు మరణించడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పొగాకు పంటకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఇలాంటి విషాదకర సంఘటనలు ఇంకెన్నో చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక పొగాకు రైతులు, వైఎస్సార్‌సీపీ నాయకులు మరియు పొగాకు బోర్డు అధికారులు పాల్గొని మృతుని కుటుంబానికి సంతాపం తెలిపారు.




# వీరులపాడు ఎస్ఐ అభిమన్యుకి జన్మదిన శుభాకాంక్షలు

## ఘనంగా సన్మానించిన మీడియా మిత్రులు

నందిగామ జులై 23(ప్రజా వీక్షణ)

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గం పరిధిలోని వీరులపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ అభిమన్యు గురువారం తన పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మీడియా ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అభిమన్యుకి శాలువా కప్పి, పూలగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ప్రజాసేవలో ఇంకా ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు గాడీపర్తి సీతారామారావు, ఖుద్దూస్, చందు, మస్తాన్, ఖాసీం, రాజు, యోనా తదితరులు పాల్గొన్నారు.




# జూలై 30న 'ఛలో కలెక్టరేట్'ను జయప్రదం చేయండి: సీఐటీయూ పిలుపు

నందిగామ, జులై 23 (ప్రజా వీక్షణం):

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మున్సిపల్ ఆఫీస్ వద్ద 'ఛలో కలెక్టరేట్' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు, సీఐటీయూ నాయకులు వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ నందిగామ మండల కార్యదర్శి కె. గోపాల్ మాట్లాడుతూ... రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలు, షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమల్లో పనిచేస్తున్న లక్షలాది మంది కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రిట్ పిటీషన్ నెంబర్లు 44902, 31806 మరియు 45705/2018 కు సంబంధించి హైకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం శాశ్వత స్వభావం గల విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, ఎన్.ఎం.ఆర్, బదిలీ, కోవిడ్, డైలీవేజ్ ఎం-బుక్, అడిషనల్ వర్కర్స్ మరియు క్లాప్ డ్రైవర్లను వెంటనే పర్మినెంట్ చేయాలని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో న్యాయమైన పీఆర్‌సీ ఇస్తామని హామీ ఇచ్చిందని, అయితే నేటి వరకు పీఆర్‌సీ కమీషన్ ఏర్పాటు చేయలేదని గోపాల్ గుర్తుచేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పీఆర్‌సీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం జూలై 30వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ ఆఫీస్‌ల వద్ద ధర్నా నిర్వహించాలని ఎ.పి. మున్సిపల్ వర్కర్స్ మరియు ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని తెలిపారు. అందులో భాగంగా మన మున్సిపాల్టీలోని కార్మికులంతా జూలై 30వ తేదీన విజయవాడలోని కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలో పాల్గొనాలని తమ యూనియన్ నిర్ణయించిందని, దీనికి అందరూ సహకరించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ అధ్యక్ష, కార్యదర్శులు సలికేటి నరేష్, సైదా, మాణిక్యం, నాగరాజు, భూషి, బేబీ మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నేడు జీలుగుమిల్లి మండలంలో విద్యాసంస్థల బంద్!

-- బంద్ విజయవంతం చేయాలని ప్రజా సంఘాల పిలుపు

-- ఎంఈఓ, పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలకు నోటీసుల అందజేత

జీలుగుమిల్లి, జూలై 23:(ప్రజా వీక్షణం)

నీట్ పేపర్ లీకేజీ, విద్యా వ్యవస్థలో పెరుగుతున్న అవకతవకలు మరియు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలకు నిరసనగా నేడు నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జీలుగుమిల్లి మండలంలో సంపూర్ణంగా విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం జీలుగుమిల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు మరియు మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ)కి బంద్ నోటీసులు అందజేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం భాస్కర్, రైతు సంఘం మండల కార్యదర్శి సిరిబత్తుల సీతారామయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి చిట్టిబొమ్మ కొండలరావు, కె. శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేశాయని, పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించే ఈ బంద్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమాన్యాలు పూర్తి సహకారం అందించి విజయవంతం చేయాలని వారు కోరారు.




# బాపట్లలో బధిరుల డిగ్రీ కళాశాల ఏర్పాటుపై ఎమ్మెల్యే నరేంద్ర వర్మ హర్షం

బాపట్ల : జూలై 23 ( ప్రజా వీక్షణం )



బాపట్ల మండలం వెదుళ్ళపల్లిలో బధిరుల డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు హర్షం వ్యక్తం చేశారు.1987లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు హయాంలో రాష్ట్రంలోనే తొలిసారిగా బధిరుల పాఠశాల ఏర్పాటు చేశారు.1999లో ముఖ్యమంత్రి చంద్ర బాబు హయాంలో బధిరుల జూనియర్ పాఠశాల ఇక్కడే ఏర్పాటు చేశారు.తిరిగి తాజాగా కూటమి ప్రభుత్వంలోనే బధిరుల డిగ్రీ కళాశాల ఏర్పాటు కావడం ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు.ఇది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంలోనే సాధ్యపడిందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంద్రధనస్సు పథకం కింద దీన్ని ఏర్పాటు చేయటం శు భసూచకం అన్నారు.దివ్యాంగుల సంక్షేమం పట్ల చంద్రబాబుకు ఉన్న నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు.రాష్ట్రంలోనే తొలిసారిగా బధి రుల డిగ్రీ కళాశాల బాపట్ల ప్రాంతంలో ఏర్పాటు కావడం తనకి ఎంతో గర్వకారణం గా ఉందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ చెప్పారు.బధిర విద్యార్థుల ఉన్నత విద్యా కలలను సాకారం చేసే ఒక మహత్తర కార్యంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి లోకేష్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.బాపట్ల మండలం వెదుళ్ళపల్లిలో ఉన్న బధిరుల ఆశ్రమ పాఠశాల సుదీర్ఘ కాలంగా శ్రవణ లోపం ఉన్న వినపడని, మాట్లాడలేని పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతోంది.ఎమ్మెల్యే నరేంద్ర వర్మ గతంలో ఈ పాఠశాలను సందర్శించి,విద్యార్థుల వసతుల కోసం తన సొంత నిధులు రూ. 6 లక్షలతో 90 మంచాలను కూడా విరాళంగా అందించారు.ఈ పాఠశాల అభివృద్ధికి అప్పట్లోనే ఆయన ప్రణాళిక రూపొందించారు. ఇక్కడ పాఠశాల విద్య పూర్తయిన తర్వాత పైచదువుల కోసం బధిర విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడం లేదా చదువును మధ్యలోనే ఆపేయాల్సి రావడం వంటి సమస్యలను ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రకటించిన ప్రతిష్టాత్మక నిర్ణయాల్లో భాగంగానే బాపట్లలోని శ్రవణ లోపం గల విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కళాశాలను మంజూరు చేస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపింది.సమాజంలో వెనుకబడిన,శారీరక సవాలు ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన కు అనుగుణంగా ఈ డిగ్రీ కళాశాల ఏర్పాటు ఒక ఉదాహరణగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. వెదుళ్ళపల్లి ప్రాంతంలో ఉన్న బధిరుల పాఠశాల,జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాల ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు.

# వర్షంలోనూ పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు

## కిరిడి గ్రామంలో ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో చెత్త తొలగింపు

ప్రజా వీక్షణం ,ఆసిఫాబాద్,23 జూలై 2026

కిరిడి గ్రామపంచాయతీలో కురుస్తున్న వర్షాన్ని కూడా లెక్క చేయకుండా పారిశుధ్య కార్మికులు గ్రామంలో పరిశుభ్రత పనులు చేస్తున్నారు. ఉపసర్పంచ్ కోట్రంగె సాగర్ ఆధ్వర్యంలో కార్మికులు గ్రామంలోని ప్రధా న రహదారులు, వీధుల్లో పేరుకుపో యిన చెత్తను తొలగించారు. వర్షం కారణ ంగా మురుగు కాలువల్లో నిలిచిన నీరు, చెత్తను సైతం తొలగించి దోమల వ్యాప్తి, అంటు వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.వర్షాకాలంలో పరిశుభ్రత పాటిం చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజ ల ఆరోగ్యం కోసం కార్మికులు కష్టపడు తున్నా రని ఉపసర్పంచ్ కోట్రంగె సాగర్ తెలిపా రు. గ్రామ ప్రజలు కూడా చెత్తను బహిరంగంగా పడేయకుండా సహకరిం చాలని కోరారు.

## రుద్ర హాస్పిటల్ లో అత్యవసర సమయంలో రక్తదానం చేసి మానవత్వాన్ని చాటిన స్నేహితులు...

సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: జూలై 23( ప్రజా వీ క్షణం న్యూస్)




కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా,కాగజ్‌నగర్ పట్టణంలోని నౌగాం బస్తి కి చెందిన కే. పద్మ (40) అనారోగ్యంతో బాధపడుతున్న చికిత్స కోసం రుద్ర హాస్పిటల్ కి వెళ్లగా, ఆమెకు రక్తం చాలా తక్కువగా ఉందని వైద్యులు గుర్తించారు. వెంటనే రక్తం అవసరమని వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. దీంతో పద్మ కుటుంబ సభ్యులు, స్నేహితులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న స్నేహితులు. ఎం.డి. తాజ్, రాజేందర్, డోంగ్రే మహేష్ వెంటనే స్పందించారు. అత్యవసర పరిస్థితిని అర్థం చేసుకుని ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి చేరుకుని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వారి రక్తదానం పద్మ చికిత్సకు ఎంతో ఉపయోగపడింది. స్నేహితులు ఆపద సమయంలో అండగా నిలిచి రక్తదానం చేసిన ఎం.డి. తాజ్, రాజేందర్, డోంగ్రే మహేష్లను పద్మ కుటుంబ సభ్యులు హృదయపూర్వకంగా అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు. వారి సేవాభావం, మానవతా దృక్పథం పలువురికి ఆదర్శంగా నిలిచింది. రక్తదానం చేయడం ద్వారా ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉంటుందని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని వారు కోరారు. అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేసిన స్నేహితులను స్థానికులు అభినందించారు.

## కస్పా పెంటపాడులో సామూహిక మరుగుదొడ్లు కూల్చివేత

### నిరసనకు దిగిన ఎస్సీ మహిళలకు మద్దతు తెలిపిన దళిత హక్కుల పోరాట సమితి

తాడేపల్లిగూడెం ప్రతినిధి జూలై 23 (ప్రజా వీక్షణం)

పెంటపాడు మండలం కస్పా పెంటపాడులోని ఎస్సీ పేటలో ఉన్న సామూహిక మరుగుదొడ్లను కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కూల్చివేయడాన్ని నిరసిస్తూ స్థానిక ఎస్సీ మహిళలు గురువారం ఆందోళన చేపట్టారు. ప్రజల వినియోగం కోసం నిర్మించిన సామూహిక మరుగుదొడ్లను తొలగించడం వల్ల మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూల్చివేతకు బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు, వెంటనే మరుగుదొడ్లను పునర్నిర్మించాలని అధికారులను కోరారు. ఈ ఆందోళనకు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కళింగ లక్ష్మణరావు మద్దతు ప్రకటించారు. దళితులకు ప్రభుత్వం కల్పించిన మౌలిక సదుపాయాలను పరిరక్షించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. కూల్చివేసిన సామూహిక మరుగుదొడ్లను తక్షణమే పునర్నిర్మించి, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



## ఎస్సీ, ఎస్టీ, బీసీల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ కోసం దళిత సేన నిరంతరం పని చేస్తోంది

### దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షుడు జిజ్జువరపు రవి ప్రకాష్

తాడేపల్లిగూడెం ప్రతినిధి జులై 23 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో గురువారం దళిత సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకర్లమూడి వెంకట్రావు అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షుడు జిజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనే దళిత సేన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు బడుగు, బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం, రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ కోసం దళిత సేన నిరంతరం పని చేస్తుందని చెప్పారు. రాబోయే ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని వివరించారు. అనంతరం ఈ నెల 29న నిర్వహించనున్న దళిత సేన 6వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ సాధించాల్సిన 10 అంశాల అజెండాకు సంబంధించిన కరపత్రాలను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మిరియాల వెంకట్రావు, కంకిపాటి సుబ్బారావు, మిరియాల అన్నపూర్ణ, దూలపల్లి నాగమణి, చింతపర్తి వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## విద్యాసంస్థల బంద్ కు రైతు సంఘం మద్దతు.

### కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి.

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు డిమాండ్..

ఏలూరు జూలై 23(ప్రజా వీక్షణం)

నీట్ పేపర్ లీకేజ్ భాధ్యత వహిస్తూ ధర్మేంధ్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ 24వ తేదీ రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ కు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ముఖ్య నాయకుల సమావేశం అన్నే భవనంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ 2014 నుండి దేశవ్యాప్తంగా 152 పరీక్షా పేపర్లు లీక్ అయ్యాయని చెప్పారు. నీట్ పేపర్ లీకేజ్ కారణంగా దేశవ్యాప్తంగా 22 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజ్ కు ప్రభుత్వం బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంధ్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, కేంద్ర ప్రభుత్వం జవాబుదారీతనంగా వ్యవహరించాలని గత నెల రోజులుగా ఆందోళనలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని చెప్పారు. పర్యావరణ వేత్త సోనం వాంగ్ చుక్ నేటికి హాస్పిటల్లో ఆమరణదీక్ష కొనసాగిస్తూన్నట్లు ప్రకటించారన్నారు 20వ తేదీ లక్షలాది మంది విద్యార్థుల శాంతి యూతంగా నిర్వహించిన పార్లమెంట్ మార్చ్ విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం కదం తొక్కిన విద్యార్థి, యువతపైన అత్యంత అమానవీయంగా లాఠీఛార్జ్ చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించి వేలాది మంది విద్యార్థులపై ఢిల్లీ పోలీలు వ్యవహరించిన తీరు అత్యంత కిరాతకం అని విమర్శించారు. ప్రజాస్వామ్యంను కాపాడాలని, దేశ విద్యావ్యవస్థలో సమూలమార్పులు కావాలని, నీట్ పరీక్షా విధానం రద్దుచేసి రాష్ట్రాల వారీగా మెడికల్ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించాలిని, నీట్ తదితర పరీక్షా పత్రాల లీకేజ్ కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని కోరుతూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో 24వ తేదీన తలపెట్టిన దేశ వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు రైతు సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## 'గిఫ్ట్ ఏ స్మైల్'తో యువకుడికి రూ.2 లక్షల సాయం

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 23 (ప్రజా వీక్షణం న్యూస్)

బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ నిర్వహిస్తున్న 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంద్వారా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం తీగల వేణి గ్రామానికి చెందిన దరావత్ వినోద్ కుమార్‌కు రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఈ నిధులతో కిరాణా అండ్ జనరల్ స్టోర్ ఏర్పాటు చేసుకునేలా సహాయం చేశారు. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించు కుని మడికొండలోని సత్య సాయి కన్వెన్షన్‌లో నిర్వ హించిన కార్యక్రమంలో కేటీఆర్ చేతుల మీదుగా లబ్ధిదారుడికి సాయం అంద జేశారు.




## వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వడ్డీ రఘురాం

తాడేపల్లిగూడెం ప్రతినిది జులై 22 (ప్రజా వీక్షణం)



తాడేపల్లిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డి రఘురాం నాయుడు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు, కార్యకర్తలతో కొనసాగుతున్న సవ న్వయం, ప్రజా సమస్యలు, రానున్న స్థానిక సంస్థలకు సంబంధించిన రాజకీయ పరిణామాలు, పార్టీ సంస్థాగత బలోపేతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ శ్రేణులు ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ఎండగట్టడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం కొనసాగించాలని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సూచించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి అవసరమైన కార్యాచరణపై కూడా మార్గనిర్దేశం చేశారు. ఈ భేటీ అనంతరం వడ్డీ రఘురామ్ నాయుడు పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ ఆశయాల సాధన కోసం కార్యకర్తలతో కలిసి మరింత కృషి చేస్తామని వివరించారు.

## అధికారం ఉంది అన్న అహంతో రెచ్చిపోతున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్..

### బిఆర్ఎస్ కార్యకర్తపై దాడి..

దేవరకద్ర 23 ప్రజావిక్షణం



వీధి లైట్లు వేరే స్థలంలో వేయమని చెప్పినందుకు అకారణంగా బి ఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్త భీమన్న పై కాంగ్రెస్ పార్టీకి చెందిన నాగారం గ్రామ సర్పంచ్ మచ్చేందర్ రెడ్డి, దాడి చేశారు. గ్రామంలో సర్పంచ్ అరాచకాలు రోజురోజుకు ముదిరిపోతున్నాయి అనిప్రజలు అంటున్నారు. విభజించు పాలించు అన్నట్టు బి ఆర్ఎస్ కార్యకర్తలపై విరుచుకుపడుతున్న నాగారం గ్రామ సర్పంచి మచ్చేందర్ రెడ్డి విషయం గ్రామంలో వీధిలైట్లు స్థాపిస్తున్న సందర్భంలో ఇటుపక్క కాదు మరో స్థలంలో నిర్మించండి అన్న పాపానికి లేనిపోని మాటలు అన్నాడని ఇష్టమొచ్చినట్టు రోడ్డుపై పడి వేసి బజారు రౌడీలా రక్తాలు వచ్చే విధంగా కొట్టడం జరిగింది. ఇలాంటి చిన్న విషయానికి గ్రామ సర్పంచి ఇంత ఘాతగానికి ఒడిగట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదని ప్రజలు అంటున్నారు.

## సర్ ప్రక్రియ పట్ల జాగ్రత్తగా వహించండి.

### పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే..

దేవరకద్ర జులై 23 ప్రజా వీక్షణం

సర్ ప్రక్రియ పట్ల బి ఆర్ఎస్ పార్టీకిచెందిన నాయకులు కార్యకర్తలు జాగ్రత్త వహించాలని స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కోరారు. గురువారం నియోజకవర్గం చిన్నచింతకుంట మండల పరిధిలోని పెద్దవడ్డెమాన్ గ్రామంలో దమగ్నపూర్ , నెల్లికోండి, సీతారాం పేట,పెద్ద వడ్డేమాన్,చిన్న వడ్డెమాన్ గ్రామాల వారీగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్ ఛార్జ్ లతో ప్రత్యేకంగా సమావేశమై కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమం పై,బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, బీఆర్ఎస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.





## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశాలతో ముగ్గురు లబ్ధిదారులకు 'సీఎం సహాయ నిధి' చెక్కుల పంపిణీ - లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా అందజేసిన కూటమి నాయకులు

జీలుగుమిల్లి (పోలవరం):జులై 23(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆదేశాల మేరకు జీలుగుమిల్లి మండలం దర్భాగూడెం గ్రామంలో సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను కూటమి నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఈ చెక్కులను హ్యాండోవర్ చేయడం విశేషం. దర్భగూడెం గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు మొత్తం రూ. 1,31,835 విలువగల చెక్కులను అందించారు. ఇందులో కొడాలి సాంబశివరావుకు రూ. 70,918, అంగని వరలక్ష్మికి రూ. 35,917, పెద్దిరెడ్డి రవీంద్ర కుమార్‌కు రూ. 25,000 చొప్పున అందజేశారు. ఆపద సమయంలో అండగా నిలిచి ఆర్థిక సాయం అందించినందుకు ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కి లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బండారు అనిల్ కుమార్, కుంజా రమేష్, సిరిబత్తుల స్వామి, రూప సత్యనారాయణ, నెలాతూరి మోహన్, సూరిశెట్టి మహేష్, కర్రి మహేష్, జాష్టి సత్తిబాబు, కొడవటి బన్ను, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వీరంకి బాలు, మండల బీసీ మోర్చా అధ్యక్షుడు గడ్డం రామకృష్ణ, టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఊడా వెంకటేశ్వరరావు, సొంటి రాము, గంటసాల అచ్యుతరావులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# CEIR పోర్టల్‌తో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ

## బాధితులకు అందజేసిన హసన్‌పర్తి పోలీసులు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 23 (ప్రజా వీక్షణం న్యూస్)

కేంద్ర ప్రభుత్వ (CEIR) పోర్టల్ సహాయంతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు హసన్‌పర్తి పోలీసులు అందజేశారు.హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ ఆధ్వర్యంలో స్టేషన్ సిబ్బం ది సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకు న్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఫోన్ల వివరాలను జఙు×= పోర్టల్‌లో నమోదు చేసి, ఐఎంఈఐ (IMEI) నంబర్ల పై నిఘా ఉంచి వాటి ఆచూకీ కనుగొన్నారు.రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ పోలీస్ స్టేషన్ లో బాధితులకు అధికారి కంగా అప్పగించి, మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి జఙు×= పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు.




# జల నిర్వహణలో వినూత్న సాంకేతికతలకు ప్రాధాన్యం

## కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 23 (ప్రజా వీక్షణం న్యూస్)




జల వనరుల సమర్థ నిర్వ హణ, నీటి వృథా నివార ణ, మురుగునీటి శుద్ధి కోసం రూపొందించిన వినూత్న స్టార్టప్‌లపై జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సమక్షంలో ప్రత్యేక ప్రజెంటేషన్ నిర్వహించారుఎన్ఐటీ వరంగల్ రూపొం దించిన గ్రే, బ్లాక్ వాటర్ శుద్ధి సాంకేతికతతో పాటు ఐఓటీ ఆధారిత స్మార్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను అధికారులు వివరించారు. ఈ సాంకేతి కతలతో నీటి వృథా, లీకేజీ లు తగ్గడంతో పాటు తాగు నీటి సరఫరా మరింత సమర్థవంతంగా నిర్వ హించవచ్చని తెలిపారు.ఈ వినూత్న సాంకేతికతల ను జీడబ్ల్యూఎంసీ పరిధి లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసి, దశలవారీగా పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలకు విస్తరించే అవకాశాలను పరిశీలించా లని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజ నం చేకూర్చే ఆవిష్కరణల కు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.



# ప్రత్తిపాడులో ఘనంగా బీజేపీ నేత పసుపులేటి వెంకట రామారావు పుట్టినరోజు వేడుకలు

తాడేపల్లిగూడెం ప్రతినిధి జులై 22 (ప్రజా వీక్షణం)

పెంటపాడు మండలంలోని ప్రత్తిపాడు గ్రామ ప్రధాన కూడలిలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకుడు పసుపులేటి వెంకట రామారావు (పీవీఆర్) పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.బీజేపీ నాయకుడు ఆరాధ్యుల అంజిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు తెలుగుదేశం పార్టీ నాయకుడు వీర్ల కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి పీవీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు వీర్ల కృష్ణ మాట్లాడుతూ పీవీఆర్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. గ్రామంలో పార్టీ అభివృద్ధి, బలోపేతానికి అంజిబాబు అంకితభావంతో పనిచేస్తుండటం అభినందనీయమని కొనియాడారు. బీజేపీ నాయకుడు ఆరాధ్యుల అంజిబాబు మాట్లాడుతూ పీవీఆర్ జన్మదిన వేడుకలను గ్రామంలో ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో తాడిపర్తి సత్యనారాయణ, పైడిముక్కల సత్యనారాయణ, తూము శ్రీనివాసరావు, వీర్ల దొరబాబు, ఆరాధ్యుల ప్రసాద్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడు విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి..





## కాంగ్రెస్ కో -ఆర్డినేటర్ బండి విజయ్ పిలుపు

కుక్కునూరు , జూలై 23:(ప్రజా వీక్షణం)

నీట్ పేపర్ లీకేజీ, విద్యా వ్యవస్థలో పెరుగుతున్న అవకతవకలు, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలకు నిరసనగా నేడు నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను కుక్కునూరు మండలంలో సంపూర్ణంగా విజయవంతం చేయాలని పోలవరం నియోజకవర్గం కోఆర్డినేటర్ బండి విజయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం పోలవరం నియోజకవర్గం కోఆర్డినేటర్ బండి విజయ్ స్వయంగా వెళ్లి కుక్కునూరు మండల పరిధిలోని పెదరాయగూడెం స్కూల్, బంజారాగూడెం స్కూల్, బోనగిరి స్కూల్లతో పాటు మండల విద్యాశాఖాధికారులకు (ఎంఈఓ) బంద్ నోటీసులు అందజేశారు. విద్యను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేశాయని, పరీక్షల నిర్వహణలో పారదర్శకత, బాధ్యులపై కఠిన చర్యలు, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించే ఈ బంద్‌కు పూర్తి సహకారం అందించి విజయవంతం చేయాలని బండి విజయ్ కోరారు.

# ఆరోగ్యవంతమైన నేలే అధిక దిగుబడులకు పునాది





## కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త కిరణ్ కుమార్

తాడేపల్లిగూడెం ప్రతినిధి జులై 23

(ప్రజా వీక్షణం)

ఆరోగ్యవంతమైన నేలే అధిక దిగుబడులకు పునాది అని కృషి విజ్ఞాన కేంద్రం(వెంకట్రామన్నగూడెం) సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పెదవేగి మండలం లక్ష్మీపు రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు గురువారం సాయిల్ శాంపిల్ కలెక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో నేల ఆరోగ్యం, శాస్త్రీయ వ్యవసాయంపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మట్టి నమూనాల సేకరణ పద్ధతిని నేర్చుకుని రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఏలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ. అనిల కుమారి మాట్లాడుతూ మట్టి నమూనాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ఒక పొలంలో 8 నుంచి 10 చోట్ల 'వి' ఆకారంలో 15--20 సెంటీమీటర్ల లోతులో మట్టి సేకరించి, బాగా కలిపిన సుమారు 500 గ్రాముల నమూనాను పరీక్షకు పంపాలని సూచించారు. కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ ఈ.రేఖ, డాక్టర్ ఏ. దేవి వరప్రసాద్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు మట్టి నమూనాలను శాస్త్రీయ పద్ధతిలో ఎలా సేకరించాలో ప్రత్యక్షంగా చూపించి ప్రత్యేక శిక్షణ అందించారు.

# నేడుస్వీయ సంరక్షణ దినోత్సవం..

దేవరకద్ర జులై 23 ప్రజావి క్షణం

స్వీయ సంరక్షణ: మనల్ని మనం కాపాడుకోవడం 108 ఈ ఎం ఆర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ వారు వైద్యులు మరియు ఆసుపత్రులపై ఆధారపడ కుండా మనల్ని మనం రక్షించుకోవడంలో స్వీయ సంరక్షణ యొక్క ప్రాముఖ్యతపై ఒక మీడియా నివేదికను విడుద ల చేసింది. స్వీయ సంరక్షణ మన ఆరోగ్యంలోని అనేక అంశాలను రక్షించడంలో సహాయపడుతుంది అని తెలంగాణా రాష్ట్ర 108 అంబులెన్స్ సేవల కార్యనిర్వాహణ అదికారి బి .సుధాకర్ ప్రకటనలో గురువారం విడుదల చేసారు.స్వీయ సంరక్షణ దినోత్సవం సమీపిస్తున్న సందర్భంగా, అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై 24న జరుపుకుంటారు. ఈ రోజును 2011లో యూకె ఆధారిత సంస్థ అయిన అంతర్జాతీయ స్వీయ సంరక్షణ ఫౌండేషన్ ( ఐ ఎస్ ఎఫ్ ) ప్రారంభించింది. ఈ తేదీని స్వీయ సంరక్షణ అనేది రోజుకు 24 గంటలు, వారానికి 7 రోజులు పాటించాల్సిన అలవాటు అని సూచించడానికి సింబాలిక్ గా ఎంచుకున్నారు.స్వీయ సంరక్షణ – ఛాతీ నొప్పి;108 ఈఎంఆర్ఐ అత్యవసర సేవల నిర్వహణ నివేదిక ప్రకారం, జనవరి 2026 నుండి జూన్ 2026 వరకు తెలంగాణలో 17,940 ఛాతీ నొప్పి కేసులు నమోదయ్యాయి. హృదయ సంబంధిత వ్యాధులు 30 మరియు 40 ఏళ్ల వయస్సులో ఉన్నవారిని కూడా ఎక్కువగా ప్రభావితం చేస్తుండడం ఆందోళన కలిగించే విషయం. స్వీయ సంరక్షణలో భాగంగా మన ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు పరీక్షించుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా గుండె జబ్బులను నివారించడానికి బ్లడ్ ప్రెషర్, ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ మరియు లిపిడ్ ప్రొఫైల్ వంటి పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలి. పరీక్షలు చేయించుకోవడంతో పాటు, ఆహారం, వ్యాయామం మరియు మానసిక ప్రశాంతపై కూడా ఎక్కువ శ్రద్ధ వహించాలి.సామాన్య ప్రజల కోసం "హార్ట్ " 5-దశల స్వీయ సంరక్షణ ప్రణాళిక హెచ్ ఆరోగ్యకరమైన ఆహారంప్రతి భోజనంలో 1 పండు ం 1 కూరగాయ జోడించ ండిఈ వ్యాయా మంరాత్రి భోజనం తర్వాత 30 నిమిషాలు నడవ డం ఏ పొగాకు/మద్యం మాను కోవడం

1 సిగరెట్/బీర్ కు "వద్దు" అని చెప్పండి

ఆర్ క్రమం తప్పని పరీక్షలు

ప్రతి 3 నెలలకు ఒకసారి బీపీ చెక్ టి

ప్రశాంతమైన మనస్సు నిద్రకు ముందు 10 నిమిషాలు ధ్యానం గత ఏడు సంవత్సరాలలో భారతదే శంలో గుండె జబ్బులతో బాధపడుతున్న వారి సంఖ్య దాదాపు మూడు రెట్లు పెరిగింది. ఇంకా ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, 15 నుండి 29 సంవత్సరాల వయస్సు గల యువకులు కూడా గుండె జబ్బులకు గురవుతున్నారు, ఇది జాతీయ గణాంక సంస్థ ( ఎన్ ఎస్ ఓ ) తాజా సర్వే ఫలితాల ప్రకారం.అధునాతన శిక్షణ ఇవ్వబడుతోంది మరియు ప్రజల ప్రాణాలను కాపాడటా నికి అన్ని ప్రయత్నాలు జరుగుత ున్నాయి.స్వీయ సంరక్షణ – స్ట్రోక్;108 ఈఎంఆర్ఐ అత్యవసర సేవల నిర్వహణ నివేదిక ప్రకారం, గత 6 నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో 5025 స్ట్రోక్ సంబంధిత అత్యవసర కేసులు నమోదయ్యాయి. బ్రెయిన్ స్ట్రోక్ కేసులు కూడా వేగంగా పెరుగుతున్నాయి. బ్రెయిన్ స్ట్రోక్ కు ప్రధాన కారణాలు అధిక రక్తపోటు, మధుమేహం, గుండె జబ్బులు మరియు అధిక కొలెస్ట్రాల్. వీటన్నిటికీ ప్రధాన కారణం వ్యక్తుల జీవనశైలి. వీటిని నివారించడానికి చురుకైన స్వీయ సంరక్షణ అవసరం .స్వీయ సంరక్షణ




ఎందుకు ముఖ్య ం?ఒత్తిడిని తగ్గిస్తుంది: స్వీయ సంరక్షణ నిరంతర పని ఒత్తిడి వల్ల కలిగే అలసట మరియు ఆందోళనను తగ్గిస్తుంది. ఇది మనకు అవసరమైన విశ్రాంతి మరియు మానసిక ప్రశాంత తను ఇస్తుంది. ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది.. మంచి పోషకా హారం, తగినంత నిద్ర మరియు వ్యాయా మం శారీరక రోగనిరోధక శక్తిని పెంచు తాయి మరియు దీర్ఘకాలిక వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఉత్పాదక తను పెంచుతుంది.మనం మానసికంగా మరియు శారీరకంగా ఫిట్ గా ఉన్నప్పుడు, మన పనిని మరింత సమర్థవంతంగా మరియు ఉత్సాహంగా చేయగలుగుతాము. ఆత్మవిశ్వాసాన్ని పెంచుతు ందిమన ఆరోగ్యం మరియు మన అవసరాలను మనం చూసుకున్నప్పుడు, మన ఆత్మగౌరవం పెరుగుతుంది. ఇది ఆత్మవిశ్వా సాన్ని మెరుగుపరు స్తుంది .స్వీయ సంరక్షణ పద్ధతులు శారీరక ఆరోగ్యం పోషకాహారం తినడం, రోజుకు కనీసం 7-8 గంటలు నిద్రపోవడం మరియు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ప్రాథమిక అవసరాలు. మానసిక ఆరోగ్యం: ధ్యానం మరియు యోగా మనస్సును ప్రశాంతంగా ఉంచడంలో సహాయపడతాయి. రోజువారీ పనుల నుండి విరామం తీసుకోవడం, పుస్తకాలు చదవడం లేదా సంగీతం వినడం ఒత్తిడిని తగ్గిస్తాయి. సామాజిక మరియు భావోద్వేగ సంరక్షణ: మనకు నచ్చిన వ్యక్తులతో సమయం గడపడం మరియు మన భావాలను ఇతరులతో పంచుకోవడం చాలా ముఖ్యం. అలాగే, మనకు నచ్చని పనులు లేదా పరిస్థితులకు "వద్దు" అని చెప్పడం నేర్చుకోవడం కూడా ఒక రకమైన స్వీయ సంరక్షణ. డిజిటల్ డిటాక్స్: సోషల్ మీడియా మరియు ఫోన్‌లకు దూరంగా కొంత సమయం గడపడం మెదడుకు విశ్రాంతిని ఇస్తుంది.ఇవన్నిటికంటే ముఖ్యమైనద అత్యవసర సమయంలో 108 కి కాల్ చేయడం గురించి తెలుసుకోవడం మరియు క్లిష్టమైన ప్రాణరక్షక సేవలను వెంటనే ఉపయోగించడం ఇది ఒక ముఖ్యమైన స్వీయ సంరక్షణ చర్య మరియు సామాజిక బాధ్యత.

# పాల వెంకటేశ్వరరావు కుటుంబానికి బీజేపీ నేత వంకా కాంచనమాల పరామర్శ





### స్థానిక పొగాకు రైతుల సమస్యలపై ఆరా..

బుట్టాయగూడెం జులై 23(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం కోటనగవరం పంచాయతీ పరిధిలోని ముప్పినవారిగుండెం గ్రామం లో విషాద ఛాయలు అలముకు న్నాయి. గ్రామానికి చెందిన ప్రముఖులు పాల వెంకటేశ్వరరావు గత 21వ తేదీన ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ నాయకురాలు, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంకా కాంచనమాల గురువారం ముప్పినవారిగుండెం గ్రామాన్ని సందర్శించారు. వెంకటేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ, పార్టీ పరంగా తగిన అండదండలు ఉంటాయని హామీ ఇచ్చారు. పరామర్శ అనంతరం కాంచన మాల గ్రామంలోని స్థానిక పొగాకు రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న ప్రస్తుత పంట పరిస్థితులు, మద్దతు ధర మరియు ఇతర స్థానిక సమస్యల గురించి క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాపట్లలో దస్తావేజు లేఖరుల భారీ ర్యాలీ

బాపట్ల : జూలై 23 ( ప్రజా వీక్షణం )

బాపట్ల దస్తావేజు లేఖరుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక పెన్‌డౌన్ సమ్మె గురువారం నాలుగో రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం దస్తావేజు లేఖరులు విధులను బహిష్కరించి ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా బాపట్ల రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం సమర్పించి, తమ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. సమస్యలు పరిష్కరించే వరకు నిరవధిక పెన్‌డౌన్ సమ్మె కొనసాగుతుందని దస్తావేజు లేఖరుల సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల దస్తావేజు లేఖరుల సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బాధితుడికి అండగా జనసేన నాయకుడు జట్లా సత్యనారాయణ

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ?1,63,341 ఆర్థిక సాయం అందజేత

టి.నర్సాపురం జులై 23(ప్రజా వీక్షణం)

"కుటుంబంలో ఒక్కరు అనారోగ్యానికి గురైనా ఆ కుటుంబమంతా తీవ్రమైన కలతకు, మానసిక వేదనకు గురవుతుంది. అలాంటి క్లిష్ట సమయంలో అండగా నిలవడమే నిజమైన మానవత్వం" అని జనసేన నాయకుడు, ఏఎంసీ డైరెక్టర్ జట్లా సత్యనారాయణ అన్నారు. ఏలూరు జిల్లా టి.నర్సాపురం మండలానికి చెందిన వల్లంపట్ల మల్లికార్జునరావు అనారోగ్యానికి గురికావడంతో ఆయన పరిస్థితిపై జట్లా సత్యనారాయణ తక్షణమే స్పందించారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించేందుకు ప్రత్యేక కృషి చేసి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 1,63,341 విలువైన చెక్కును నేరుగా బాధితుడైన మల్లికార్జునరావుకు అందజేశారు. "ఒక వ్యక్తి కష్టాల్లో ఉన్నప్పుడు చేయూతనివ్వడం మన బాధ్యత. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మల్లికార్జునరావుకి ఈ సిఎంఆర్ఎఫ్ చెక్కు రూపంలో పెద్ద ఉపశమనం లభిస్తుందని ఆశిస్తున్నాను." అని జట్లా సత్యనారాయణ, ఏ ఎంసీ డైరెక్టర్ అన్నారు. ఆపద సమయంలో స్పందించి, త్వరితగతిన ఆర్థిక సాయం అందేలా కృషి చేసిన జట్లా సత్యనారాయణకు బాధితుడు మల్లికార్జునరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# స్మరణీయ నాయకునికి జనసేన నేతల ఘన నివాళి





### కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం మృతికి సంతాపం..

### ఆయన కుమార్తె క్రాంతిని పరామర్శించిన ఏడు మండలాల నాయకులు

టి. నర్సాపురం జులై 22(ప్రజా వీక్షణం):

కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం ఇటీవల స్వర్గస్తులైన విషయం మన అందరికీ తెలిసినదే. ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఏడు మండలాల అధ్యక్షులు మరియు ముఖ్యనాయకులు ఆయన కుమార్తె బార్లపూడి క్రాంతిని నేరుగా కలిసి పరామర్శించారు. అనంతరం ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో టి. నర్సాపురం మండల జనసేన అధ్యక్షులు అడపా నాగరాజు, కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి, పోలవరం మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని, బుట్టాయిగూడెం మండల అధ్యక్షులు మెట్టా బుచ్చిరాజు, జిల్లా కార్యదర్శి పాదం కృష్ణ, గోపాలపురం నియోజ కవర్గం జనసేన నాయకులు కవులూరు సత్తిబాబు, జీ ఎస్ ఎన్ నాయుడు, సింగంశెట్టి మనోహర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ముద్రగడ కుటుం బానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండ గా ఉంటుందని ఈ సందర్భంగా నాయ కులు తెలిపారు.

## ఆంగ్లేయులకు సింహస్వప్నం ఆజాద్

ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ : పీ.సీ.సాయిబాబు

బాపట్ల : జూలై 23 ( ప్రజా వీక్షణం )

చంద్రశేఖర్ ఆజాద్ బ్రిటిష్ వారి గుండెల్లో నిద్రించి, వారికి సింహ స్వప్నంగా మారారని ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ : పీ.సీ.సాయిబాబు పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమర యోధులు చంద్రశేఖర్ ఆజాద్ 120 వ జయంతి సందర్భంగా గురువారం ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో బాపట్ల మండల పరిషత్ కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ.....భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న తొలి సాయుధ పోరాట యోధుడు చంద్రశేఖర్ ఆజాద్ అని తెలిపారు. లాల లజపతిరాయ్ మృతికి కారణమైన ఆంగ్లేయ అధికారులపై ప్రతీకారం తీర్చుకొని, భారతీయుల సత్తా చాటారని కొనియాడారు. ఆయన త్యాగం నిరుపమానమైనదని అన్నారు. ఆయన రుణం మనం ఎన్నటికీ తీర్చుకోలేనిదన్నారు. ఆంగ్లేయుల చేతికి చిక్కకూడదనే ఆలోచనతో, చివరకు బ్రిటిష్ పోలీసులు చుట్టుముట్టగా తనను తాను పిస్తోల్ తో కాల్చుకొని అమరుడు అయ్యారని తెలియజేశారు. నేటి యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు షేక్.జామృద్ బాషా, తమలపాకుల భాస్కరరావు, కార్యకర్తలు నర్రా సాంబు, గవిని శ్రీనివాస రావు, రామకోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.




# బంధంచర్లలో మాతృమూర్తి నాంచారమ్మ "పెద్దకర్మ"..






### హాజరై నివాళులర్పించిన ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు

టి. నర్సాపురం (బంధంచర్ల):జులై 23 (ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా, టి. నర్సాపురం మండలం, బంధంచర్ల గ్రామంలో దివంగత కీ॥శే॥ నాయుడు పుల్లయ్య గౌడ్ సతీమణి, మాతృమూర్తి నాయుడు నాంచారమ్మ స్వగృహం వద్ద గురువారం నిర్వహించిన "పెద్దకర్మ" కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ బొరగం శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయుడు నాంచారమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన శ్రీనివాసులు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం మృతురాలి కుమారులు నాయుడు ధర్మరాజు గౌడ్, నాయుడు గురవయ్య గౌడ్, నాయుడు రామకృష్ణారావు గౌడ్ మరియు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ గాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కల్నేడి రాంబాబు, చాందిని ప్రభాకర్, సీనియర్ నాయ కులు రామ్ కుమార్, ఎపుకుంట గ్రామ కమిటీ అధ్యక్షులు సాధనాల బూసిబా బు, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు యల్లాపు సురేష్, మండల తెలుగుయువత అధ్యక్షులు కల్నేడి వాసు, మక్కినవారిగూడెం సొసైటీ అధ్య క్షులు ఆచంట సూర్యనారాయణ, మక్కి నవారిగూడెం పంచాయతీ ప్రెసిడెంట్ ఎమ్. గోపాలరావు, కిలారి సాంబశి వరావు, మాధవరావుతో పాటు పలువు రు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ దేవరకద్రలో మున్సిపాలిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా భారీ శాంతియుత నిరసన ర్యాలీ..





**దేవరకద్ర జులై 23 ప్రజా వీక్షణం**

దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు దేవరకద్ర మున్సిపాలిటీ లో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరియు ఇతర కాం గ్రెస్ నాయకుల అరెస్టులను ఖండి స్తూ స్థానిక కొత్త బస్టాండ్ వద్ద భారీ ధర్నా శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహి ఓంచారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో న్యాయం కోరుతూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను నిరసిస్తూ గొంతెత్తిన రాహుల్ గాంధీ ని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యంపై దాడి అని నాయకులు మండిపడ్డా రు.ప్రజా స్వామ్యంలో ప్రతిపక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం, ప్రజల గొంతుకను అణచివేయాలని ప్రయత్నిం చడం రాజ్యాంగ విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. విద్యార్థుల భవి ష్యత్తు కోసం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ వెనుక డుగు వేయదని నాయకులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య ఉద్యమా లను ఎలాంటి నిర్బంధాలతోనూ అణచి వేయలేరని, అన్యాయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలతో కలిసి నిరంతరం పోరాడుతుందని నాయకులు తెలిపారు .ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీకొత్త అరవింద్ కుమార్ రెడ్డి , దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజల్ రెడ్డి , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ అంజన్ కుమార్ రెడ్డి , మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి ,అలాగే ఈ నిరసన ర్యాలీలో దేవరకద్ర మండలం, మున్సిపాలిటీకి చెందిన సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్త ఓలు, మహిళలు, యువజన కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని రాహుల్ గాంధీకి సంఘీభావం తెలిపారు.

# నీట్ పేపర్ లీక్, అణచివేత వైఖరిపై కాటారంలో కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిరసన.

**జయశంకర్ భూపాలపల్లి. ప్రజా వీక్షణం , , జూలై 23:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం చౌరస్తాలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలపై శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వేమునూరి ప్రభాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆయన చేసిన కీలక వ్యాఖ్యలు ఇలా ఉన్నాయి:

**ప్రధాన ముఖ్యాంశాలు:**

కేంద్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం: నీట్ (చీజుజు) పేపర్ లీక్ కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారినా, కేంద్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. బాధ్యత వహించాల్సిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇప్పటివరకు రాజీనామా చేయకపోవడం సిగ్గుచేటని, దీనిపై బీజేపీ నాయకులు మౌనం వహించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.

**అగ్రనేతల అరెస్టులు, దాడులు ఖండన:**

విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా తదితరులు శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే, వారిపై దాడులు చేసి అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హత్య అన్నారు. రాహుల్ గాంధీ కుటుంబం ఈ దేశం కోసం ప్రాణాలర్పించిందని, అలాంటి కుటుంబానికి చెందిన నాయకులపై విచక్షణ కోల్పోయి లాఠీచార్జ్ చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు.

**మోడీ ప్రభుత్వంపై విమర్శలు:**

ప్రధాని నరేంద్ర మోడీకి పిల్లలు లేరనే ఉద్దేశంతోనే దేశంలోని యువత, విద్యార్థుల భవిష్యత్తును రోడ్డుపాలు చేస్తూ, వారి జీవితాలతో ఆటలాడు తున్నారని ఆరోపించారు. శాంతియు తంగా ఆందోళన చేస్తున్న విద్యార్థినులు, మహిళలపై వేలాది మంది పోలీసులతో లాఠీచార్జ్ చేయించి, టిఆర్ గ్యాస్ ప్రయోగించడం దారుణమని పేర్కొన్నారు.



**సోనం వాంగ్చుక్ దీక్ష భగ్నంపై:**

ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరాహార దీక్ష చేస్తున్న ప్రముఖ పర్యావరణవేత్త సోనం వాంగ్చుక్‌ను బలవంతంగా ఎత్తికెళ్లి, ఆయన ఆరోగ్య పరిస్థితిని గోప్యంగా ఉంచడం అప్రజాస్వామికమని ఖండించారు.

**బీజేపీ నేతల తీరుపై ధ్వజమెత్తుతూ...**

దేశంలో యువత తమ హక్కుల కోసం పోరాడుతుంటే వారిని "దేశద్రోహులు"గా చిత్రీకరిస్తూ, మతం పేరుతో లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ నాయకులు విద్యార్థుల సమస్యలపై నోరు మెదపకుండా మౌనం వహించడం సిగ్గుచేటన్నారు.

**అమిత్ షా కుటుంబంపై విమర్శలు:**

అమిత్ షా తన కుమారుడిని బీసీసీఐ కార్యదర్శిగా చేయడంలో చూపిన శ్రద్ధ, దేశంలోని నిరుద్యోగ యువత భవిష్యత్తును కాపాడటంలో చూపడం లేదని విమర్శించారు.విద్యార్థులకు, యు వతకు న్యాయం జరిగే వరకు, బీజేపీ ప్రభుత్వం గద్దె దిగే వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహి ళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేశభక్తి, సేవాభావాన్ని పెంపొందిస్తున్న శాన్వి డిఫెన్స్ అకాడమీ





## మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ జూలై 23( ప్రజా వీక్షణం )**

విద్యార్థులకు విద్యతో పాటు దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందిస్తూ దేశ సేవ దిశగా తీర్చిదిద్దుతున్న శాన్వి జూనియర్ కళాశాల ౘ డిఫెన్స్ అకాడమీ అభినందనీయమని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. "కమ్ టు లెర్న్-- గో టు సర్వ్" అనే నినాదంతో యువతను సైన్యం, రక్షణ రంగం, సామాజిక సేవ వైపు ప్రోత్సహించడం గొప్ప విషయమన్నారు. కళాశాల నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మేయర్, విద్యార్థులు కష్టపడి, క్రమశిక్షణతో లక్ష్యాలను సాధించాలని సూచించారు. సామాజిక కార్యకర్త అరెశెట్టి మునిందర్ సేవలను అభినంది ంచారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బం ది, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీ. నరసాపురం మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి వెలిది నాగబాబు ఇంట విషాదం

ఈ నెల 26న (ఆదివారం) రెగుంట కృష్ణవేణి పెద్దకర్మ కార్యక్రమం

పాల్గొనాల్సిందిగా కూటమి నాయకులు, కార్యకర్తలకు పిలుపు

**టీ. నరసాపురం జులై 23(ప్రజా వీక్షణం):**



ఏలూరు జిల్లా టీ. నరసాపురం మండలం కేతవరం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వెలిది నాగబాబు మేనత్త రెగుంట కృష్ణవేణి ఈ నెల 14వ తేదీన స్వర్గస్తులయ్యారు. ఆమె అకాల మరణం పట్ల మండల కూటమి శ్రేణులు, స్థానిక నాయకులు తమ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో దివంగత కృష్ణవేణి ఆత్మశాంతి కోసం నిర్వహిస్తున్న పెద్దకర్మ (దినకార్యం) కార్యక్రమాన్ని ఈ నెల 26వ తేదీ (ఆదివారం) నాడు జగ్గవరం (కేతవరం) గ్రామ సమీపంలో నిర్వహించ నున్నట్లు వెలిది నాగబాబు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగ్గవరంలో జరిగే ఈ సంస్మరణ కార్యక్రమానికి తెలుగుదేశం, జనసేన మరియు భారతీయ జనతా పార్టీ (కూటమి) ప్రజాప్రతినిధులు, మండల, గ్రా మ స్థాయి నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు మరియు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై అమరురాలికి శ్రద్ధాంజలి ఘటించాలని కోరారు.

# తల్లికి వందనం' -- ప్రతి తల్లికి ప్రభుత్వ భరోసా

కుటుంబ సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది:

ఏలూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షురాలు ఆకుల అరుణ కుమారి

**ఏలూరు:జులై 22(ప్రజా వీక్షణం)**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "తల్లికి వందనం" పథకం కింద అర్హులైన ప్రతి తల్లి బ్యాంకు ఖాతాలో నేరుగా ఆర్థిక సాయం జమ చేయడం అభినందనీయమని ఏలూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్య క్షురాలు ఆకుల అరుణ కుమారి తెలిపా రు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ... ఈ పథకం ద్వారా తల్లులపై ఉన్న ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, పిల్లల విద్యాభ్యా సానికి మరింత ప్రోత్సాహం లభిస్తుంద న్నారు. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాల ంటే తల్లిని గౌరవించి, ఆమెకు ఆర్థికంగా అండగా నిలవాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కొనియాడారు.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచుతోందని అరుణ కుమారి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా 'తల్లికి వందనం' పథకం ద్వారా లబ్ధి పొందుతున్న తల్లులందరికీ ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో ఇలాంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# జనసేన నాయకులు జట్లా సత్యనారాయణ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

బాధితురాలికి కొండంత అండ: రాజనాల సూర్య చంద్రమ్మకు రూ.62 వేల ఆర్థిక సాయం

**మధ్యాహ్నపు వారి గూడెం:జులై 22(ప్రజా వీక్షణం)**

ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందని ఏఎంసీ డైరెక్టర్ జట్లా సత్యనారాయణ పేర్కొన్నారు.ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలం మధ్యాహ్నపు వారి గూడెం గ్రామానికి చెందిన రాజనాల సూర్య చంద్రమ్మ తీవ్ర గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఇటీవల హార్ట్ సర్జరీ చేయించుకున్నారు. ఈ క్రమంలో ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన 62,000/- విలువైన చెక్కును జట్లా సత్యనారాయణ మరియు గ్రామ కూటమి నాయకులు బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా జట్లా సత్యనారాయణ మాట్లాడుతూ వైద్య చికిత్సలు భారంగా మారిన తరుణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఎంతో ఉపశమనాన్ని ఇస్తుందని, కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని తెలిపారు. చెక్కు అందుకున్న బాధితురాలి కుటుంబ సభ్యులు సహకరించిన నాయకులకు, ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతలపూడి.నవీన్, పి.ఎస్. పవన్, తోట సత్యనారాయణ, సింగలూరు దొరబాబు, వరుకుటి రాజేష్, పోతన నాగు, తమ్మిశెట్టి రాంబాబు, పుల్లారావు, వీరస్వామి, మణికంఠ, బాబురావు, బాలస్వామి, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, రమేష్, బద్రి, నాగార్జున తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.



Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

# చేపల పేరుతో ఘరానా చోరీ.. ఏలూరు రూరల్ పోలీసుల వలలో చైన్ స్నాచర్!

**రూ. లక్ష విలువైన బంగారు నానుత్రాడు, బైక్ స్వాధీనం**

**నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు**

**ఏలూరు (రూరల్):జులై 23(ప్రజా వీక్షణం)**

ఏలూరు రూరల్ మండలం శ్రీపర్రు వంతెన సమీపంలో చేపలు విక్రయిస్తున్న వృద్ధ మహిళ వద్ద చేపలు కొనుగోలు చేస్తున్నట్లు నటించి, ఆమె మెడలోని సుమారు రూ. లక్ష విలువైన బంగారు నానుత్రాడును లాక్కొని పరారైన నిందితుడిని ఏలూరు రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు.బాధితురాలి ఫిర్యాదుతో తక్షణమే రంగంలోకి దిగిన పోలీసులు చాకచక్యంగా దర్యాప్తు చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి రూ. లక్ష విలువ చేసే బంగారు నానుత్రాడుతో పాటు నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని (బైక్) స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసిన అనంతరం న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఏలూరు రూరల్ పోలీసులు వెల్లడించారు.




# జంగారెడ్డిగూడెం నూతన డిఎస్పీగా బి.హెచ్.వెంకటేశ్వర్లు

**బాధ్యతలు స్వీకరించిన 1991 బ్యాచ్ అధికారిలి**

**జంగారెడ్డిగూడెం:జులై 23(ప్రజా వీక్షణం)**

జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ నూతన డిఎస్పీగా బి.హెచ్.వెంకటేశ్వర్లు బుధవారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు ఆయన ఈ పదవిని స్వీకరించారు. ఇక్కడ డిఎస్పీగా సేవలందించిన సుస్మిత రామ్‌నాథన్ నంద్యాలకు బదిలీకావడంతో, ఆమె స్థానంలో వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టడం జరిగింది.1991 బ్యాచ్‌కు చెందిన బి.హెచ్.వెంకటేశ్వర్లుకి ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో సీఐగా పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఉంది. ఇటీవల విజయవాడలోని అజిత్ సింగ్ నగర్ సీఐగా సేవలందిస్తూ, ఉద్యోగోన్నతి (ప్రమోషన్) పై జంగారెడ్డిగూడెం డిఎస్పీగా నియమితుల య్యారు.బాధ్యతలు స్వీకరించిన నూతన డిఎస్పీకి సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.జంగారెడ్డిగూడెం ఎస్ఐ వీరప్రసా ద్, ట్రాఫిక్ ఎస్ఐ కుటుంబరావు,తడికలపూడి ఎస్ఐ వల్లి పద్మ,ఏఎస్ఐ సంపత్ మరియు కార్యాలయ సిబ్బంది ఆయనకు పూలబొకేలు, మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక శ్రీ ఆంజనేయస్వామి ఆలయ అర్చకులు డిఎస్పీ కార్యాలయానికి విచ్చేసి, నూతన డిఎస్పీకి వేదాశీర్వచనం తో పాటు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.




# మహిళకు బియ్యం,నిత్యవసర సరుకులు అందజేత

**బాపట్ల : జూలై 23 ( ప్రజా వీక్షణం )**

బాపట్ల జిల్లా బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం కర్లపాలెం పంచాయితీ గేమెక్షన్ మిల్లు సమీపంలో ఒక మహిళకు రెడ్డి సేవా మిత్ర ఆధ్వర్యంలో గురువారం బియ్యం,నిత్యవసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా రెడ్డి సేవా మిత్ర సెక్రటరీ ఎట్రా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత 4 సంవత్సరాల నుంచి పేదలకు నిత్యావసర సరుకులు,గ్రామాలలో ఉచిత నేత్ర వైద్య శిబిరాలు,విద్యలో ప్రతిభ కనబరుస్తూ ఉన్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నామని తెలియజేశా రు.మండ లంలోని 20 గ్రామ పంచాయితీల్లో కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా మిత్ర అధ్యక్షులు నంగు గోవర్ధన్ రెడ్డి,కోశాధికారి అట్లా హరిబాబు రెడ్డి,ఎంపీటీసీ షేక్ ఆసిఫ్,శంషీర్ తదితరులు పాల్గొన్నారు.



# జోరుగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ కార్యక్రమాలు..

**దేవరకద్ర జులై 23 ప్రజావిక్షణం**

దేవరకద్ర మండల పరిధిలోని అడవి అంజిలాపురం స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మేరకు గ్రామంలో గురువరము ఓటర్ లిస్ట్ కు సంబంధించి ఎస్ ఐ ఆర్ సంబంధించి జోరుగా ఫారాలు నింపుతున్నారు. ప్రతి ఒకరు కూడా సర్ ప్రక్రియ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. సర్ ప్రక్రియ కార్యక్రమం సంబంధించి బి ఎల్వోలు ఇంటి వద్దకు వచ్చి ఇంటి యజమానికి సంబంధించి ఫారాలు నింపుతున్నారు. అందుకు ప్రజలు కూడా వారికి పూర్తిగా సహకరించాలని అధికారులు కోరుతున్నారు.



# దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో బిసి యువ నాయకుడు రాంపండు..

**దేవరకద్ర జూలై 23 ప్రజా వి క్షణం**



దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ రేస్ లో బిసి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కురువ రాంపండు ఉన్నట్లు పార్టీ నాయకుల ద్వారా తెలిసింది. మార్కెట్ కమిటీ చైర్మన్ ల పదవీకాలం ముగియడంతో ఈ పదవికి నాయకులు పోటాపోటీ పడుతున్నారు. ఈసారి బిసి ల కు చెందిన నాయకులకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని ఎమ్మెల్యే సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. పార్టీ కోసం కష్టపడే వారికి పదవులు వస్తాయని అలాంటి దానిలో రాంపండు ముందంజలో ఉన్నారు. స్థానిక ఎమ్మెల్యే దగ్గర రాంపండు మంచి గుర్తింపుగా ఉన్నారు. ఈసారి మార్కెట్ చైర్మన్ పదవి బిసి లకు కేటాయించాలని అందులో ఈ పదవి కోసం తాను రేసులో ఉన్నట్లు రాంపండు తెలిపారు. చివరకు మార్కెట్ చైర్మన్ పదవి ఇచ్చేది ఎమ్మెల్యే చేతుల్లోనే ఉన్నది. ఈ పదవి కోసం రాంపండు ఎంతో ఎదురుచూస్తున్నారు.

# నేడు పోలవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పర్యటన!

**పలు పాఠశాలల్లో జరగనున్న 'మెగా పేరెంట్స్ మీటింగ్'లకు హాజరుకానున్న ఎమ్మెల్యే**

**పోలవరం:జులై 24(ప్రజా వీక్షణం)**



ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం శాసనసభ్యులు చిర్రి బాలరాజు నేడు (24-07-2026, శుక్రవారం) నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లో విస్తృతంగా పర్యటించనున్నారు. విద్యారంగంలో పాఠ శాలల పురోగతి, విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిం చనున్న 'మెగా పేరెంట్స్ మీటింగ్' కార్యక్ర మాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్నారు.ఎమ్మెల్యే ఈ రోజు పర్యటన సమయ పట్టిక ప్రకారం.. ఉదయ ం 9:10 గంటలకు జీలుగుమిల్లి జెడ్పీ హైస్కూల్‌లో జరిగే మెగా పేరెంట్స్ మీటింగ్‌తో తన పర్యటనను ప్రారంభిస్తారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి ఉదయం 9:40 గంటలకు బర్రింకలపాడు ఏపీ ఆర్ స్కూల్ మరియు కాలేజీలో నిర్వహించే సమావేశానికి హాజరవుతారు. ఆ తర్వాత ఉదయం 10:50 గంటలకు కామయ్యపాలెం జెడ్పీ హైస్కూల్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమవుతారు. చివరగా, మధ్యాహ్నం 12:00 గంటలకు బుట్టాయగూడెం మండలం, అంతర్వేదిగూడెం స్కూల్‌లో జరిగే మెగా పేరెంట్స్ మీటింగ్‌లో పాల్గొనడంతో ఎమ్మెల్యే పర్యటన ముగుస్తుంది.

# సాకుగా చేసుకుని కాంగ్రెస్ హింసాత్మక రాజకీయాలు: బీజేపీ నేత సునీల్ రావు

**కరీంనగర్ జూలై 23( ప్రజా వీక్షణం )**

నీట్ పరీక్షను సాకుగా చేసుకుని కాంగ్రెస్ పార్టీ హింసాత్మక రాజకీయాలకు పాల్పడుతోందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఆరోపించారు. గురువారం కరీంనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నీట్ పరీక్షలపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పటికీ, కాంగ్రెస్ రాజకీయ లబ్ధి కోసం ఆందోళనలను రెచ్చగొడుతోందని విమర్శించారు. పార్లమెంట్, పోలీసులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యబద్ధమైన ఆందోళన కాదని అన్నారు. పోటీ పరీక్షల లీకేజీలపై కాంగ్రెస్ గత పాలనలో ఎవరైనా మంత్రులు రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా జాబ్ క్యాలెండర్, ఉద్యోగాల హామీల అమలు ఎక్కడుందని నిలదీశారు. ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా చర్చించేందుకు బీజేపీ సిద్ధంగా ఉందని, హింసాత్మక చర్యలను మాత్రం సహించబోమని సునీల్ రావు హెచ్చరించారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**తాడిచెర్లలో కోకో లైఫ్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పలు వైద్య సేవలు**

**తాడేపల్లిగూడెం ప్రతినిధి (జూలై 23) (ప్రజా వీక్షణం)**

కోకో లైఫ్ సామాజిక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మోండలీజ్ సంస్థ ఆర్థిక సహకారంతో, ఆఫ్రో (యాక్షన్ ఫర్ ఫుడ్ ప్రొడక్షన్) సంస్థ ఆధ్వర్యంలో, గుడ్ సమారిటన్ క్యాన్సర్ ఆసుపత్రి (ఏలూరు) సహకారంతో గురువారం కామవరపుకోట మండలం తాడిచెర్ల గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి తాడిచెర్లతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య సేవలను పొందారు. జ్వరాలు, రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, గుండె సంబంధిత వ్యాధులు, మోకాళ్ల నొప్పులు, చర్మ వ్యాధులు, మహిళల ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్ స్క్రీనింగ్ తదితర పరీక్షలను నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆఫ్రో సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ పి.విజయ ప్రసాద్ మాట్లాడుతూ కోకో సాగు చేస్తున్న గ్రామాల్లో మోండలీజ్ సంస్థ సహకారంతో భవిష్యత్తులో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి, గ్రామీణ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాడిచెర్ల గ్రామ మాజీ సర్పంచ్ పసుమర్తి పార్థసారథి, మోండలీజ్ ఏరియా ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్‌లు సాజిద్ ఉర్ రెహమాన్, ఎస్. మనోజ్ కుమార్ రెడ్డి, ఆఫ్రో సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ పి.విజయ ప్రసాద్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి. జానీ, ఫీల్డ్ ట్రైనర్లు కె. శివ, డి.ఆకేష్, బి.జ్యోతి, గుడ్ సమారిటన్ క్యాన్సర్ ఆసుపత్రి వైద్యులు డా. చంద్ర, ప్రజా సంబంధాల అధికారి వినీల్, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక సీహెచ్‌ఓ టి. యశోద, ఏఎన్ఎంలు రత్నకుమారి, జయశ్రీ, ఆశా కార్యకర్తలు జయమణి, లక్ష్మికుమారి తదితరులు పాల్గొన్నారు.




# హుజురాబాద్ లో బీఎల్ఏలతో ప్రణవ్ సమావేశం

**హుజురాబాద్ టౌన్, జూలై 23( ప్రజా వీక్షణం )**

హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ మండల,పట్టణ బిఎల్ఏలతో సమగ్ర ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియ(సర్) పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ గారు.ఇప్పటివరకు వార్డు,గ్రామాల్లో మ్యాపింగ్,అన్ మ్యాపింగ్ సంబంధించి పూర్తి వివరాలు బిఎల్ఏ దగ్గర ఉండాలని,సమస్యలు ఉన్న దగ్గర సంబంధిత కో ఆర్డినేటర్లకు సమాచారం అందజేయాలని,త్వరితగతిన ప్రక్రియ పూర్తి చేసి హుజురాబాద్ నియోజకవర్గాన్ని అగ్ర స్థానంలో ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు, మండల,పట్టణ అధ్యక్షులు, వార్డ్ అధ్యక్షులు,బిఎల్ఏలు పాల్గొన్నారు.



# నీట్ లీక్‌కు బాధ్యత వహించి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**కరీంనగర్ జూలై 23( ప్రజా వీక్షణం )**

నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును ఖండిస్తూ కరీంనగర్‌లోని 35, 36, 55 డివిజన్ల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మారుతి నగర్, కాపువాడ ప్రధాన చౌరస్తా వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 23 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడితే చూస్తూ ఊరుకోబోమన్నారు. విద్యార్థులపై లాఠీచార్జ్‌ను ఖండిస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని దొంతి గోపి, ఎం.డి. ఇర్షాద్ అలీ, మాదాసు శ్రీనివాస్ తెలిపారు.




# నాగర్‌కర్నూల్ పోలీస్ స్టేషన్‌లో నూతన సీసీ కెమెరాల ప్రారంభించిన జిల్లా ఎస్పీ ఎమ్మెల్యే

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి: ప్రజా వీక్షణం జులై 23**

ప్రజల భద్రతకు ఆధునిక సాంకేతికత వినియోగమే లక్ష్యం: ఎమ్మెల్యే.నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణలో సీసీ కెమెరాలు కీలకం: ఎమ్మెల్యే. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు సీసీ కెమెరాలు దోహదపడతాయని వ్యాఖ్య. సురక్షిత నాగర్‌కర్నూల్ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్, వైస్ చైర్మన్ బాదం రమేష్ పాల్గొన్నారు. టౌన్ ప్రెసిడెంట్ జక్కా రాజు, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు హాజరు. డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు, ఎస్ఐలు, పోలీసు అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.
ప్రజల భద్రతే లక్ష్యం సురక్షిత నాగర్‌కర్నూల్ నిర్మాణమే ధ్యేయం ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి.

GENERAL NEWS

24 శుక్రవారం, జులై 2026

10

www.prajaveekshanam.in

ప్రజావీక్షణం

దినపత్రిక

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులకు ఆగస్టు 3 వరకు గడువు పొడిగించిన తెలంగాణ హైకోర్టు

**హైదరాబాద్: ప్రజా వీక్షణం**

తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (TUWJF) దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన తెలంగాణ హైకోర్టు, ప్రస్తుతం అమల్లో ఉన్న జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటును ఆగస్టు 3, 2026 వరకు పొడిగిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది.పిటిషనర్ తరఫున అడ్వకేట్ బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపించారు.తదుపరి విచారణ వరకు ప్రస్తుతం ఉన్న అక్రిడిటేషన్ కార్డులు చెల్లుబాటులో ఉంటాయని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో గుర్తింపు పొందిన జర్నలిస్టులు తమ విధులను యథావిధిగా కొనసాగించేందుకు మార్గం సుగమమైంది. అక్రిడిటేషన్ పొడిగింపు కోరిన జర్నలిస్టుల జాబితాను కోర్టులో సమర్పించాలని పిటిషనర్‌ను హైకోర్టు ఆదేశించింది.అదే జాబితాను 2026 జూలై 15న సమాచార మరియు పౌర సంబంధాల శాఖ (I&PR)కు ఇప్పటికే సమర్పించినట్లు కోర్టు నమోదు చేసి, అదే ప్రతిని కోర్టులో దాఖలు చేయాలని సూచించింది.ఈ కేసు తదుపరి విచారణను ఆగస్టు 3, 2026కు హైకోర్టు వాయిదా వేసింది.

## ప్రజలకంటే బీజేపీకి పదవులే ముఖ్యం

-ఒక వ్యక్తి పదవి కోసం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును బలిపీఠం ఎక్కించారు

బీజేపీకి నైతిక విలువలు ఉంటే ధర్మేంద్ర ప్రధాన్ తో రాజీనామా చేయించాలి

-ఢిల్లీ కేంద్రంగా చేస్తున్న ఆందోళనకు బీసీ సంక్షేమ సంఘం మద్దతు

-బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్

**జయశంకర్ భూపాలపల్లి. ప్రజా వీక్షణం , జులై 23:**

ప్రతిరోజు పార్టీ కంటే, పదవుల కంటే, తమకు దేశమే ముఖ్యమని మాట్లాడే బీజేపీ నేతలు పదవులకు రాజీనామాలు చేయాలని దేశమంతా ఉద్యమిస్తుంటే రాజీనామా చేయకుండా పదవులను పట్టుకుని వేలాడుతున్నారని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేందర్ గౌడ్ మాట్లాడారు. నీట్ పరీక్షను సమర్థవంతంగా నిర్వహించలేని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను రాజీనామా చేయించకుండా..బీజేపీ ప్రభుత్వం 22 లక్షల మంది విద్యార్థుల ప్రయోజనాల కంటే ఒక వ్యక్తి రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని భావిస్తున్నట్టుగా దేశ ప్రజలకు అర్థమవుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వానికి ఏ మాత్రం నైతిక విలువలు ఉన్న కేంద్ర మంత్రితో రాజీనామా చేయించి..నీట్ లీకేజీ కారణంతో 22 మంది విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన అందరిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నీట్ పరీక్షల నిర్వహణ ఒక కేంద్ర ప్రభుత్వ బాధ్యత కాదని ఇందులో రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత కూడా ఉందని ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతున్నారని, అలాంటప్పుడు కేంద్ర ప్రభుత్వం నిర్వహించలేని సందర్భంలో, కేంద్ర ప్రభుత్వం తక్షణమే నీట్ ను రద్దుచేసి రాష్ట్రాలకే నీట్ పరీక్షలను నిర్వహించే అధికారం కలిపించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల పక్షాన ఢిల్లీలో గత 23 రోజులుగా ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన సోనం వాంగ్ చుక్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం, అనంతరం గత మూడు రోజులుగా ఢిల్లీలో విద్యార్థి, యువజనలు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతుంటే..పోలీసుల లాఠీలకు పని కల్పించి..కేంద్రం రక్తం కళ్ల చూసిందే తప్ప..ఆందోళన కారులను చర్చలకు పిలిచి వారి డిమాండ్లను పరిష్కరించలేకపోవడం చాలా విచారకరమన్నారు. విద్యార్థుల ఆందోళనకు బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, విద్యార్థుల డిమాండ్లు నెరవేర్చే వరకు, కేంద్ర మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు బీసీ సంక్షేమ సంఘం ఉద్యమిస్తుందని మహేందర్ గౌడ్ హెచ్చరించారు.



## కస్తూర్బా పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి..

జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలి..

తెలంగాణ రక్షణ సేన మండల అధ్యక్షుడు అంబాల హరీష్..

**జమ్మికుంట, ప్రజా వీక్షణం జూలై 23..**



జమ్మికుంట పట్టణంలోని కస్తూరిబా బాలికల హాస్టల్లో సమస్యలను పరిష్కరించాలని ఈ యొక్క సమస్యలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన మండల అధ్యక్షుడు అంబల హరీష్, డిమాండ్ చేశారు. గత వారం రోజుల నుండి కస్తూర్బాపాఠశాలలో ఉన్న విద్యార్థినిలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నంలో పురుగులు రావడం నీళ్లతో సాంబార్ చేయడం అదేవిధంగా విద్యార్థులకు వాటర్ సౌకర్యం లేకపోవడం వల్ల స్నానం చేయడానికి బహి ర్భూమికి వెళ్లడా నికి ఇబ్బందులు ఎదు ర్కొంటుంటే ప్రిన్సిపాల్ చూసి చూడనట్టు వ్యవ హరిం చడం వల్ల ఇక్కడ ఉన్న సమస్యలను మండల అధికారులకు గాని జిల్లా అధికారులకు గాని తెలియ జేయకుండా ఎవరైనా విద్యార్థులు వారి తల్లిదండ్రులకు చెప్పితే వారిని భయాందోళనలకు గురి చేస్తుందని పేర్కొన్నారు. కూత వేటు దూరంలో ఉన్న మండల అధికారులు కూడా కనీసం వచ్చి విద్యార్థులను పరామర్శించకపోవడం విద్యార్థుల పట్ల విద్యాధికారుల నిర్లక్ష్యం కనబడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు లేదా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించాలని లేనియెడల తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు..

## సింగరేణి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి





### సింగరేణి అధికారులతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమీక్ష సమావేశం

**ప్రజా వీక్షణం ,గోదావరిఖని:**

రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం సింగరేణి అధికారులతో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గోదావరి ఖని చౌరస్తాలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులను వేగవంత ంగా పూర్తి చేయాలని అధికారు లకు సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, సంబంధిత ప్రాంతాల్లో రహదారు లను వెంటనే అభివృద్ధి చేయాలని ఆదేశి ంచారు .అలాగే సింగరేణి ఖాళీ క్వార్టర్ల పరిసరాల్లో పెరిగిపోయిన చెట్లు, పొదలను తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. ఖాళీ క్వార్టర్లు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలు గా మారకుండా తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలకు సురక్షిత మైన వాతావరణం కల్పించాలని అధికా రులను ఆదేశించారు.ప్రజా అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ సింగరేణి పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆర్జీ-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ తో పాటు సింగరేణి వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి దేవాలయాన్ని అద్భుతంగా నిర్మిస్తాం:





### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**ప్రజా వీక్షణం ,గోదావరిఖని:**

పట్టణంలోని మెయిన్ చౌరస్తాలోని పోచమ్మ తల్లి ఆలయాన్ని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేవాదాయ శాఖ ద్వారా సుమారు రూ.40 లక్షల నిధులతో పోచమ్మ తల్లి దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా, భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆలయ నిర్మాణంలో నాణ్యత కు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, అవసరమైతే అదనపు నిధులు సమకూ ర్చి పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు."పోచమ్మ తల్లి ఆలయం ఈ ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా ఆధునిక సదుపాయాలతో ఆలయాన్ని అద్భుతంగా నిర్మిస్తాం. నిర్మాణ వ్యయంలో ఎలాంటి వెనుకడుగు వేయం" అని ఎమ్మెల్యే పేర్కొ న్నారు .అనంతరం పోచమ్మ తల్లి దేవాల య నూతన నిర్మాణానికి సంబంధించిన నమూనా చిత్రాన్ని (మోడల్ డిజైన్) ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆవిష్కరిం చారు .ఈ కార్యక్రమంలో రామగుండం నగర మే యర్ మహంకాళి స్వామి, ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్, కార్పొరేషన్ అధ్య క్షుడు బొంతల రాజేష్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదిత రులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం...వొడితల ప్రణవ్..

- రవాణా వ్యవస్థ ద్వారా గ్రామాలకు కనెక్టివిటీ పెంచుతున్నాం.
- బొంతుపల్లి గ్రామంలో బస్ సర్వీసును ప్రారంభించిన ప్రణవ్.
- రైతులకు ఉపయోగపడే కల్వర్టు ప్రారంభం..
- ముఖ్యమంత్రి,మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన ప్రణవ్,గ్రామస్థులు..
- బస్ సర్వీసును ఉపయోగించుకోండి...

**హుజురాబాద్, జూలై 23( ప్రజా వీక్షణం )**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ఉచిత బస్ సౌకర్యాన్ని కల్పించామని,మహిళల చుట్టే కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం రోజున జమ్మికుంట నుండి గద్దపాక వరకు నడిచే బస్ సర్వీసును బొంతుపల్లి గ్రామంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు ప్రణవ్ కు మంగళ హారతు లతో ఘన స్వాగతం పలికారు, అనంతరం మహిళలతో కలిసి టికెట్ తీసుకొని బస్ లో ప్రయాణిం చారు. మహాల క్ష్మీ,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకా లు అందుతున్నాయా అని మహిళలను అడగగా అందుతున్నాయని చాలా సంతోషంగా ఉన్నామని వారు తెలిపారు .అంతకుముందు ఇదే గ్రామంలో 8 లక్షల ఎస్డియఫ్ నిధులతో నిర్మించిన కల్వర్టును ప్రణవ్ ప్రారంభించారు.ఈ కల్వర్టు ద్వారా సుమారు 60 ఎకరాల పై చిలుకు రైతులకు ఇది ఉపయోగ పడుతుందని,ఈ విషయంపై హుజురాబాద్ ఇంచార్జి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే మంజూరు చేపించిన ప్రణవ్ కు గ్రామస్థులు,రైతులు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని,ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలకు ప్రయోజనం చేకూరే పనులు చేస్తున్నామని,గ్రామాల్లో రవాణా వ్యవస్థను మెరుగు పరిచేందుకు రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని దీన్ని గ్రామాల ప్రజలు ఉపయోగిం చుకోవాలని కోరారు.ఈ సర్వీసు మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,జిల్లా ఇంచార్జి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వీణవంక మండల శాఖ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజావీక్షణం దినపత్రిక

SPORTS/ BUSINESS

24 శుక్రవారం, జులై 2026

www.prajaveekshanam.in

# 18 బంతుల్లో తొలి హాఫ్ సెంచరీ..

జింబాబ్వేతో మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ, గ్రౌండ్ నలుమూలలా చూడముచ్చటైన షాట్లతో హోరెత్తించాడు. ప్రత్యర్థి బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ఆరంభం నుంచే విరుచుకుపడిన ఈ యంగ్ బ్యాటర్, చూడచక్కని టైమింగ్‌తో బంతిని సరిహద్దులు దాటించాడు. క్రీజులో ఉన్నంతసేపు ప్రేక్షకులకు పండగ వాతావరణాన్ని అందిస్తూ, కేవలం 18 బంతుల్లోనే తన తొలి అంతర్జాతీయ టీ20 అర్ధశతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌తో అంతర్జాతీయ టీ20ల్లో 50 ప్లస్ పరుగులు చేసిన అత్యంత పిన్న వయస్కుడిగా వైభవ్ ప్రపంచ రికార్డు పుస్తకాల్లోకి ఎక్కాడు. సరిగ్గా 15 ఏళ్ల 118 రోజుల వయస్సులో ఈ ఘనత సాధించి, గతంలో గిబ్రాల్టర్‌కు చెందిన లూయిస్ బ్రూస్ (16 ఏళ్ల 56 రోజులు) పేరిట ఉన్న రికార్డును తుడిచిపెట్టేశాడు. ఈ అద్భుత ప్రదర్శనతో అంతర్జాతీయ క్రికెట్‌లో భారత యువ రక్తం సత్తా ఏమిటో ప్రపంచానికి చాటిచెప్పాడు. హాఫ్ సెంచరీ సాధించిన వెంటనే మరింత భారీ షాట్‌కు యత్నించిన వైభవ్ దురదృష్టవశాత్తూ అవుటయ్యాడు. జింబాబ్వే బౌలర్ రిచర్డ్ ఎన్‌గరావా విసిరిన వైడ్ బ్యాక్ ఆఫ్ లెంగ్త్ బంతిని గాల్లోకి లేపగా, డీప్ థర్డ్ మ్యాన్ వద్ద ఉన్న బెన్ కర్రన్ క్యాచ్ అందుకోవడంతో ఈ సంచలన ఇన్నింగ్స్‌కు తెరపడింది. అవుటైనప్పటికీ, అతడు ఆడిన దూకుడు ఇన్నింగ్స్ మ్యాచ్‌కే ఆకర్షణగా నిలిచింది. చిన్న వయస్సులోనే కొండంత ఆత్మవిశ్వాసంతో ఆడుతున్న వైభవ్ సూర్యవంశీ ఇన్నింగ్స్, భారత బ్యాటింగ్ భవిష్యత్తుపై ధీమాను పెంచింది. ఈ పిన్న వయస్కుడి విధ్వంసకర ఫామ్ రాబోయే మ్యాచ్‌ల్లో టీమిండియాకు అతిపెద్ద అడ్వాంటేజ్‌గా మారనుంది.

# కామన్వెల్త్ గేమ్స్‌లో ఇండియాకు తొలి పతకం !

గ్లాస్గో వేదికగా జరగనున్న కామన్వెల్త్ గేమ్స్ 2026 ప్రారంభోత్సవానికి ముందే భారత్ తన పతకాల వేటను ఘనంగా మొదలుపెట్టింది. టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన స్టార్ బాక్సర్ లవ్లీనా బొర్గోహైన్ , మహిళల 75 కేజీల విభాగంలో నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. దీంతో భారత్‌కు కనీసం కాంస్య పతకం ఖాయమైంది. ఈ విభాగంలో కేవలం ఐదుగురు బాక్సర్లు మాత్రమే పోటీ పడుతుండటంతో లవ్లీనాకు బై లభించింది. కామన్వెల్త్ గేమ్స్ నిబంధనల ప్రకారం, బాక్సింగ్ సెమీఫైనల్‌లో ఓడిన ఇద్దరు క్రీడాకారులకు కూడా కాంస్య పతకాలు ప్రదానం చేస్తారు. కాబట్టి, రింగ్‌లోకి దిగకముందే లవ్లీనా పతకం సాధించినట్లైంది. ఆమె జులై 31న జరగనున్న సెమీఫైనల్ బౌట్‌లో తలపడనుంది. ఈ పతకంతో లవ్లీనా ఒలింపిక్స్, ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్ వంటి ప్రతిష్టాత్మక టోర్నీలలో పతకాలు సాధించిన అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. కామన్వెల్త్ గేమ్స్ చరిత్రలో ఆమెకు ఇదే తొలి పతకం కావడం విశేషం. ఈ ఏడాది కామన్వెల్త్ గేమ్స్‌లో క్రీడల సంఖ్యను పదికి కుదించారు. బ్యాడ్మింటన్, హాకీ, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్ వంటి క్రీడలు లేకపోవడంతో భారత బృందం సంఖ్య 125కి తగ్గింది. అయినప్పటికీ, అథ్లెటిక్స్, బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్‌లలో భారత్ మంచి ప్రదర్శన కనబరుస్తుందని క్రీడాభిమానులు ఆశిస్తున్నారు.



# జింబాబ్వేపై ఇండియా గ్రాండ్ విక్టరీ..

## వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర హాఫ్ సెంచరీ

జింబాబ్వేతో హరారే వేదికగా జరిగిన త్రీ-మ్యాచుల టి20 సిరీస్ లోని ఫస్ట్ మ్యాచ్ లో ఇండియా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి విన్నింగ్ ట్రాక్ ఎక్కింది. యంగ్ బ్యాటింగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగి ఇండియాకు ఈజీ విక్టరీ అందించాడు. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ కు దిగిన జింబాబ్వే భారత బౌలర్ల ధాటికి నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 125 పరుగులు చేసింది. వెస్లీ మధ్వేరే (39) టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో మయాంక్ యాదవ్, ప్రిన్స్ యాదవ్ లకు రెండేసి వికెట్లు దక్కాయి. చిన్ని టార్గెట్ తో బరిలోకి దిగిన ఇండియా.. కకేవలం 13.2 ఓవర్లలోనే 3 వికెట్లకు 126 పరుగులు చేసింది. యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ (19 బంతుల్లో 50, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) తో ఇంటర్నేషనల్ కెరీర్ లో తొలి ఫిఫ్టీ నమోదు చేసి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబానికి రెండు వికెట్లు దక్కాయి. ఈ గ్రాండ్ విక్టరీతో ఎనిమిది మ్యాచుల తర్వాత ఫైనల్ గా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఖాతాలో ఒక సాలిడ్ విన్ పడింది. 126 రన్స్ ఛేజింగ్ ను ఇండియా పవర్ ఫుల్ గా స్టార్ట్ చేసింది. జింబాబ్వే పేసర్ ముజారబాని ఫస్ట్ ఓవర్ లోనే ఓపెనర్ అభిషేక్ శర్మను కేవలం 1 రన్ కే అవుట్ చేసి బిగ్ షాక్ ఇచ్చినప్పటికీ, వైభవ్ సూర్యవంశీ మాత్రం అస్సలు తగ్గలేదు. ఫోర్లు, సిక్సర్ల సునామీ సృష్టిస్తూ కేవలం 18 బంతుల్లోనే విధ్వంసకర హాఫ్ సెంచరీ మార్క్ క్రాస్ చేశాడు. ఈక్రమంలో ఇషాన్ కిషన్ (35) తో రెండో వికెట్ కు 45 పరుగులు జోడించాడు. అయితే ఫిఫ్టీ కంప్లీట్ చేసిన నెక్స్ట్ బాల్ కే వైభవ్ అవుట్ అయ్యాడు. ఆ తర్వాత శ్రేయస్ (28 నాటౌట్) చివరికంటా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. తెలుగుస్టార్ తిలక్ వర్మ (6 నాటౌట్) తో కలిసి తను నాటౌట్ గా నిలిచాడు. వైభవ్ టోర్నడో ఇన్నింగ్స్ తో అతను ఔటైనా, ఇండియా విక్టరీ టార్గెట్ కేవలం ఒక ఫార్మాలిటీగా మారిపోయింది. అంతకుముందు టాస్ గెలిచి ఫస్ట్ బౌలింగ్ ఎంచుకున్న ఇండియా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ డెసిషన్ ను బౌలర్లు పర్ఫెక్ట్ గా జస్టిఫై చేశారు. యంగ్ పేసర్లు మయాంక్ యాదవ్ (2/18), ప్రిన్స్ యాదవ్ (2/19) చెరో టూ వికెట్లు తీసి జింబాబ్వే బ్యాటింగ్ లైనప్ ను డిస్టర్బ్ చేశారు. ఇండియా బౌలర్ల పిన్ పాయింట్ లైన్ అండ్ లెంగ్త్ ధాటికి జింబాబ్వే చిన్న స్కోరు మాత్రమే మాత్రమే చేయగలిగింది. జింబాబ్వేను అతి తక్కువ స్కోరుకే పరిమితం చేయడంతోనే ఇండియా మ్యాచ్ లో కంప్లీట్ ఫేవరెట్ గా నిలిచింది. పవర్ ప్లే లోనే రన్ రేట్ ను నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లిన వైభవ్ సూర్యవంశీ ఇన్నింగ్స్ మ్యాచ్ ఫలితాన్ని చాలా స్పీడ్ గా డిసైడ్ చేసింది. ఈ సాలిడ్ పర్ఫార్మెన్స్ తో త్రీ-మ్యాచుల సిరీస్ లో ఇండియా 1-0 తో లీడ్ సాధించింది. రెండో టీ20 శనివారం ఇదే వేదికపై జరుగుతుంది.






# చైనా ఓపెన్‌లో సింధుకు నిరాశ

జపాన్ ఓపెన్ విజయం ఇచ్చిన జోష్?లో చైనా ఓపెన్? టోర్నమెంట్? బరిలో దిగిన భారత షట్లర్ పీవీ సింధుకు నిరాశ ఎదురైంది. ఈ టోర్నీ రెండో రౌండ్?లో సింధు ఓడిపోయింది. గురువారం రౌండ్ ఆఫ్ 16లో చైనీస్ బ్యాడ్మింటన్ ప్లేయర్ చెన్?ను ఢీ కొట్టిన సింధు పోరాడి ఓడిపోయింది. ఈ మ్యాచ్?లో 21-16, 20-22, 18-21 తేడాతో సింధును ఓడించిన చెన్ క్వార్టర్స్ ఫైనల్?కు దూసుకెళ్లింది.అయితే ఈ మ్యాచ్?ను సింధు ఘనంగా ఆరంభించింది. తొలి సెట్?లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శింది 21-16 తేడాతో ప్రత్యర్థి చెన్?పై సింధు నెగ్గింది. ఇక రెండో సెట్?లో చెన్ పుంజుకుంది. సింధుకు గట్టి పోటీనిస్తూ పోరాడింది. అయినప్పటికీ సింధు ఎక్కడా వెనక్కి తగ్గలేదు. ఆమె కూడా ధీటుగా బదులిచ్చింది. దీంతో హోరాహోరీగా సాగింది. అయితే సెట్ ఆఖర్లో 20-22 స్వల్ప తేడాతో సింధుపై చెన్ నెగ్గింది. దీంతో చెరో సెట్ సొంతం చేసుకున్నారు. ఇక ఫలితం కోసం మూడో సెట్ ఆడాల్సి వచ్చింది. ఇక మూడో సెట్?లో కూడా సింధు గట్టిగా పోరాడింది. కానీ ప్రత్యర్థిపై కాస్త పైచేయి సాధించిన చెన్ ఈ సెట్?ను 18- 21తో గెలుచుకొని మ్యాచ్?లో విజయం సాధించింది. దీంతో సింధు ఇంటిబాట పట్టింది.

# మళ్లీ ఇంగ్లాండ్‌లోనే ఫైనల్

ఫైనల్ మ్యాచ్ తేదీ వేదికను ప్రకటించిన ఐసీసీ అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ 2027 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఫైనల్ మ్యాచ్ షెడ్యూల్?ను ఖరారు చేసింది. ఈ మ్యాచ్? వచ్చే ఏడాది జూన్ 09 నుంచి 13 దాకా జరగనున్నట్లు ప్రకటించింది. కాగా, ఈ ప్రతిష్ఠాత్మక మ్యాచ్?ను ఈసారి కూడా ఇంగ్లాండ్?లోనే నిర్వహించనున్నారు. ఇంగ్లాండ్?లోని ఓవల్ స్టేడియం ఈ మ్యాచ్?కు వేదిక కానుంది. ప్రస్తుతం (వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్) నాలుగో రౌండ్ కొనసాగుతోంది. ఈ క్రమంలో వచ్చే ఏడాది ఫైనల్ జరుగుతుందని ప్రకటించింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్ల మధ్య ఈ ఛాంపియన్‌షిప్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ 2027 జూన్ 9 నుంచి 13 దాకా 'ది ఓవల్' మైదానంలో జరుగుతుంది. కాగా, గతంలో 2021, 2023, 2025 ఫైనల్స్ ఇంగ్లాండ్‌లోనే జరిగాయి. ఈసారి కూడా ఫైనల్ మ్యాచ్?కు ఇంగ్లాండే ఆతిథ్యం ఇవ్వనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్?షిప్? సైకిల్ టోర్నీ పాయింట్ల పట్టికలో ప్రస్తుతం ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉంది. ఆ జట్టు ఇప్పటివరకు ఎనిమిది మ్యాచ్‌లు ఆడగా, ఏడింటిలో విజయం సాధించి, కేవలం ఒక మ్యాచ్‌లో ఓడిపోయింది. దీంతో విన్నింగ్ పర్సెంటేజీ 87.50తో కంగారూలు టాప్?లో కొనసాగుతున్నారు. ఇక డిఫెండింగ్ ఛాంపియన్ సౌతాఫ్రికా రెండో స్థానంలో ఉంది. ఆ జట్టు ఇప్పటిదాకా నాలుగు మ్యాచ్‌లు ఆడగా, మూడింటిలో గెలిచి, ఒక టెస్టులో ఓడింది. సౌతాఫ్రికా పాయింట్ పర్సంటేజ్ ప్రస్తుతం 75.00గా ఉంది. న్యూజిలాండ్ (72.22) మూడో స్థానంలో, బంగ్లాదేశ్ (58.33) నాలుగో స్థానంలో ఉన్నాయి. ప్రస్తుత డబ్ల్యూటీసీ పట్టికలో భారత్ ఐదో స్థానంలో ఉంది. ఈ సైకిల్‌లో భారత్ ఇప్పటిదాకా తొమ్మిది మ్యాచ్‌లు ఆడింది. ఇందులో నాలుగింటిలో గెలిచి, మరో నాలుగింటిలో ఓడిపోయింది. ఒక టెస్టు మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. దీంతో 48.15 పాయింట్ పర్సంటేజీతో టీమ్‌ఇండియా ఐదో స్థానంలో కొనసాగుతోంది. ఈ సైకిల్?లో భారత్ వచ్చే నెలలో రెండు మ్యాచ్?లు ఆడనుంది. శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్? ఉంది. డబ్ల్యూటీసీ భాగంలో జరగనున్న ఈ సిరీస్?లో భారత్? విజయం సాధిస్తే పాయింట్ల పట్టికలో జట్టు పైకి వెళ్లే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఇప్పటినుంచి భారత్ ఆడనున్న ఒక్క టెస్టులోనూ ఓడిపోకుండా ఆడితేనే ఫైనల్?కు చేరే అవకాశం ఉంటుంది.

# టాక్సిక్ ..భిన్నమైన కథాంశంతో రూపొందించిన చిత్రం




కేజీఎఫ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రాక్ స్టార్ యశ్ నటిస్తున్న తాజా పాన్ ఇండియా చిత్రం ’టాక్సిక్: చిత్రం ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవల విడుదలైన టీజర్, ప్రోమో వీడియోలు, పాటల్లో కనిపించిన బోల్డ్ కంటెంట్ సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత కె. వెంకట నారాయణ తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టాక్సిక్ సాధారణ కమర్షియల్ సినిమా కాదని, తాము ఇప్పటివరకు నిర్మించిన చిత్రాల కంటే పూర్తిగా భిన్నమైన కథాంశంతో రూపొందించామని ఆయన తెలిపారు. ప్రేక్షకులు థియేటర్లలో ఈ సినిమాను చూసిన తర్వాత తప్పకుండా కొత్త అనుభూతిని పొందుతారని, సినిమా ముగిసిన తర్వాత చిత్ర బృందాన్ని అభినందిస్తారనే పూర్తి నమ్మకం తనకు ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా, ’టాక్సిక్’ ఒక కల్పిత కథ ఆధారంగా రూపొందిన సినిమా అని, ముఖ్యంగా పెద్దల కోసం రూపొందించిన ప్రత్యేక కథనమని ఆయన స్పష్టం చేశారు. సినిమా టైటిల్‌కు తగ్గట్టుగానే ఇందులో భావోద్వేగాలు, యాక్షన్, రొమాన్స్ ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఉంటాయని సంకేతాలు ఇచ్చారు. ఇటీవల విడుదలైన 'మనసాగదే' పాటకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. యశ్, తారా సుతారియా మధ్య సాగే ఈ రొమాంటిక్ ట్రాక్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచింది. ని అందించిందని ఆమె సోషల్ మీడియా ద్వారా పేర్కొన్నారు. దీంతో ఈ పాటకు మరింత క్రేజ్ ఏర్పడింది. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# బోల్డ్ సన్నివేశాల్లో నటించలేను: కాజల్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ మరోసారి తన వ్యక్తిగత అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు. సినిమాల్లో బికినీ, బోల్డ్ సన్నివేశాలు, రొమాంటిక్ సీన్స్‌పై ఇటీవల జరుగుతున్న చర్చల మధ్య ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా పెళ్లి తర్వాత హీరోయిన్లు గ్లామర్ పాత్రలు చేయడంపై వస్తున్న విమర్శల నేపథ్యంలో కాజల్ స్పందించిన తీరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రస్తుతం ’ది ఇండియా స్టోరీ’ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న కాజల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, కెరీర్ ప్రారంభం నుంచే తాను బికినీ లేదా అతిగా బోల్డ్ సన్నివేశాల్లో నటించడానికి ఆసక్తి చూపలేదని తెలిపారు. అలాంటి పాత్రలు చేయడం తనకు వ్యక్తిగతంగా అసౌకర్యంగా అనిపిస్తుందని, అందుకే ఎన్నో భారీ చిత్రాలను కూడా వదులుకున్నానని వెల్లడించారు. సినిమాల కోసం లేదా డబ్బు కోసం నా వ్యక్తిత్వానిల్పిన అటానని, తన నటించిన పాత్రల గురించి భవిష్యత్తులో తన బిడ్డకు వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో కథలు, పాత్రల ఎంపికలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు.నా కొడుకు నా సినిమాలు చూసి గర్వపడాలి. అతను అసౌకర్యంగా ఫీలయ్యే పాత్రలు నేను చేయాలనుకోవడం లేదు. అందుకే ఇప్పుడు ప్రతి కథను చాలా ఆలోచించి ఎంపిక చేసుకుంటున్నాను అని ఆమె పేర్కొన్నారు. ఇదిలా ఉంటే, ఇటీవల ’టాక్సిక్’ సినిమాలో యశ్‌తో కలిసి నటించిన కియారా అద్వానీ రొమాంటిక్ సన్నివేశాలపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరిగిన నేపథ్యంలో కాజల్ పాత వ్యాఖ్యలు మళ్లీ వైరల్ అవుతున్నాయి.



# రాజకీయ ఎంట్రీ ఆధారంగా రూపొందిన జననాయగన్

తమిళనాడు ముఖ్యమంత్రి, కథానాయకుడు విజయ్ నటించిన చివరి చిత్రం ’జన నాయగన్’ తెలుగులో ’జన నాయకుడు’ పేరుతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంక్రాంతికి విడుదల కావాల్సిన ఈ మూవీ సమస్యలను దాటుకుని ఎట్టకేలకు విడుదలైంది. దళపతి వెట్రి కొండాన్ (విజయ్) ఓ ఖైదీగా జైలు జీవితాన్ని గడుపుతుంటాడు. ఓ వ్యాపారవేత్తని అంతం చేయడానికి జైలుపై పడిన ముఠాని ఎదురించి నిజాయతీ కలిగిన జైలు అధికారి (గౌతమ్ మేనన్) దృష్టిని ఆకర్షిస్తాడు. ఆ అధికారి సాయంతో ఆగస్టు 15న క్షమాభిక్ష కింద బయటకొస్తాడు వెట్రి. అంతలోనే ఆ అధికారి ఓ ప్రమాదంలో మరణిస్తాడు. దాంతో అతని కుమార్తె విజ్జి (మమిత బైజు)ని పెంచే బాధ్యతని వెట్రి తన భుజాన వేసుకుంటాడు. చిన్నప్పుడు తల్లి దారుణ హత్యని ప్రత్యక్షంగా చూసిన విజ్జి ప్రతి చిన్న విషయానికీ భయంతో వణికిపోతుంటుంది. ఆమెను ధైర్యవంతురాలిగా మార్చి, సైన్యంలో చేర్పించాలని నిర్ణయించుకుంటాడు. అందుకోసం శిక్షణ కూడా ఇప్పిస్తుంటాడు. ఇంతలో జాన్ హిమ్లర్ (బాబీ దేవోల్) విజ్జిని లక్ష్యంగా చేసుకుని ఆమెని అంతం చేయాలని తన ముఠాని పంపుతాడు. ఇంతకీ విజ్జిని జాన్ హిమ్లర్ లక్ష్యంగా చేసుకోవడానికి కారణమేమిటి? హిమ్లర్ ఎవరు? అతన్ని వెట్రి కొండాన్ ఎలా ఎదిరించాడు?విజ్జిలోని భయాన్ని పోగొట్టి ఆమెని ధైర్యవంతురాలిగా మార్చాడా?లేదా? విద్వేషాల్ని రగిలించడానికి పతకం వేసిన జాన్ హిమ్లర్ అసలు లక్ష్యమేమిటి?ఆయనకీ రాజకీయ నాయకుడు రోజా రంగస్వామి (ప్రకాశ్‌రాజ్)కీ మధ్య సంబంధం ఏమిటన్నది కథ. తెలుగులో విజయంతమైన ’భగవంత్ కేసరి’ స్ఫూర్తితో రూపొందిన చిత్రమిది. ఇది మక్కీకి మక్కీ రీమేక్ కానప్పటికీ... ఆ కథలోని ఆత్మ, పాత్రలు పక్కాగా కనిపిస్తాయి. దాంతో తెలుగు ప్రేక్షకులకు అడుగడుగునా ’భగవంత్ కేసరి’ సినిమానే గుర్తొస్తుంది.విజయ్ రాజకీయ అజెండా, మితిమీరిన వాణిజ్యాంశాల మధ్య కథలోని అసలు ఆత్మ నలిగిపోయింది. తమిళనాడు ఎన్నికలకు ముందు రూపొందిన ఈ సినిమా విజయ్ రాజకీయ ఆలోచనల్ని, అజెండాని మాత్రం పక్కాగా తెరపై ఆవిష్కరించింది. ఆయనకు రాజకీయంగా లబ్ధి చేకూ ే మమిత బైజు మంచి నటనని ప్రదర్శించారు. పతాక సన్నివేశాల్లో ఆమె చేసిన పోరాటాలు ఆకట్టుకుంటాయి. పూజా హెగ్డే పాత్ర పరిధి తక్కువే కానీ, ఆమె తెరపై హుందాగా కనిపించారు. బాబీ దేవోల్ పాత్రలో బలం ఉంది. ముఖ్యంగా ద్వితీయార్ధంలో ఆయన పాత్రలో చోటు చేసుకునే మార్పు మంచి డ్రామాని పండిస్తుంది. ప్రియమణి పాత్రలో మలుపు ఆకట్టుకుంటుంది. ప్రకాశ్‌రాజ్, నాజర్, గౌతమ్ మేనన్ పాత్రల పరిధికి తగ్గట్టుగా నటించారు.




# రణ్‌వీర్ ప్రళయ్‌లో దక్షిణాది బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ ?

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న భారీ బ్జడెట్ చిత్రం ’ప్రళయ్’పై ఇప్పటికే సినీ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజా వార్త ఇప్పుడు మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా దక్షిణాది నటి కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికైనట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కళ్యాణి ప్రియదర్శన్ ఇప్పటికే తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో పలు విజయవంతమైన చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించారు. సహజమైన నటన, అందంతో యువతలో ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పరచుకున్న ఆమెకు ఇప్పుడు బాలీవుడ్‌లో భారీ అవకాశం దక్కబోతుందనే వార్త చర్చనీయాంశంగా మారింది. రణ్‌వీర్ సింగ్ వంటి స్టార్ హీరో సరసన నటించే అవకాశం రావడం ఆమె కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు.

రణ్‌వీర్ సింగ్ తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నారు. అలాంటి హీరోతో కళ్యాణి జోడీ కట్టడం సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ఎలా ఉంటుందో తెలుసుకోవాలని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా దక్షిణాది ప్రేక్షకుల్లో కూడా ఈ కాంబినేషన్‌పై చర్చ మొదలైంది. 'ప్రళయ్' చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. యాక్షన్ సీక్వెన్సులతో పాటు భావోద్వేగాలకు కూడా ప్రాధాన్యత ఇచ్చే కథగా రూపొందుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రమాణాలతో సినిమాను రూపొందించేందుకు మేకర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికపై అధికారిక ప్రకటన రాకపోయినా, త్వరలోనే చిత్రబృందం పూర్తి తారాగణాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.



Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com